తీన్మార్
తెలుగు దినపత్రిక

# కపట వ్యూహాలు...!

'చరిత్రను మరచిన వారు దానిని పునరావృతం చేస్తారు'- తరచు ఉదాహృతమవుతుండే ఈ మాటలు ఎడ్మండ్ బర్క్‌వని కొందరు, జార్జి శాంటాయనవని మరికొందరు, విన్‌స్టన్ చర్చిల్‌వని ఇంకొందరు అంటారు. ఎవరివైతేనేం అవి పరిపూర్ణ సత్య వాక్కులు కదా. కార్ల్‌మార్క్స్ కూడా అదే సత్యాన్ని మరింత ప్రభావశీలంగా చెప్పారు. ఈ విప్లవ ప్రవక్త ఇలా అన్నారు: 'తొలుత ఒక విషాదం గానూ పిదప ఒక ప్రహసనంగానూ చరిత్ర తనను తాను పునరావృతం చేసుకొంటుంది.' సరే, పార్లమెంటు, సుప్రీంకోర్టు నిర్ణయాలలో ఏది సర్వోన్నతమైనది? ఇదీ, ఇప్పుడు న్యాయకోవిదులు, శాసనకర్తలు, పాలనా విజ్ఞులు చర్చిస్తున్న ప్రశ్న. రాజ్యాంగ విధులు నిర్వహిస్తున్న ముగ్గురు పెద్దలు ఈ చర్చలో ప్రధాన పాత్ర వహిస్తున్నారు. మొదటివారు గౌరవనీయ ఉప రాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ (జననం 1951)బీ రెండవవారు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా (జననం 1962)బీ మూడవ వారు కేంద్ర న్యాయ శాఖ మంత్రి కిరణ్ రిజిజు (జననం 1971). మొదటి మాన్యుడికి అత్యవసర పరిస్థితి (1975-77) అనుభవాలు ఉండి ఉంటాయి. రెండో మాన్యుడు ఎమర్జెన్సీ గురించి విని ఉంటారు లేదా చదివి ఉంటారు, మూడో మాన్యుడు, తాను నిర్వహిస్తున్న పదవి రీత్యా అత్యవసర పరిస్థితి చరిత్రను చదివి ఉంటారు. 1967లో ఒక మామూలు ఆస్తి వివాదం చరిత్ర సృష్టించింది. అది గోలక్‌నాథ్ వెర్సెస్ స్టేట్ ఆఫ్ పంజాబ్'. ఈ కేసులో సుప్రీంకోర్టు మెజారిటీ తీర్పు (6:5) వెలువరించింది. భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక హక్కులను రద్దు చేసే లేదా తగ్గించే అధికారం పార్లమెంటుకు లేదని సుప్రీంకోర్టు తీర్పు స్పష్టం చేసింది. ఈ కేసులో ప్రధానాంశం 'స్వేచ్ఛ' కాదు, 'ఆస్తి'. ఈ కారణంగా ఆ చర్చ అప్పటికి సైద్ధాంతిక రూపం తీసుకున్నది. కేశవానంద భారతి వెర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ (1973) కేసుకు సంబంధించి సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పులో కలవరం కలిగించే అంశాలు ఏవీ లేవు. ఇందులోనూ ప్రధాన సమస్య 'ఆస్తి'. కేరళ భూసంస్కరణల చట్టాన్ని సుప్రీంకోర్టు సమర్థించింది. పిటీషనర్ వాదన తిరస్కృతమయింది. ప్రాథమిక హక్కులతో సహా రాజ్యాంగాన్ని సవరించేందుకు పార్లమెంటుకు అధికారమున్నదని సుప్రీంకోర్టు సమర్థించింది. అయితే రాజ్యాంగ మౌలిక నిర్మాణం లేదా స్వభావాన్ని మార్చే అధికారం పార్లమెంటుకు లేదని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. రాజ్యాంగ మౌలిక నిర్మాణమేమిటో వివాదానికి తావు లేని విధంగా సుప్రీంకోర్టు పేర్కొంది. సమాఖ్య విధానం, లౌకిక వాదం, స్వతంత్ర న్యాయవ్యవస్థ రాజ్యాంగ మౌలిక లక్షణాలు అని నాటి రాజ్యాంగ ధర్మాసనం నిర్దేశించింది. దీన్ని ఎవరు తప్పుపట్టగలరు? పార్లమెంటు, సుప్రీంకోర్టు నిర్ణయాలలో ఏది సర్వోన్నతమైనది అనే అంశంపై చర్చ కొనసాగింది. అయితే గోలక్‌నాథ్ కేసులో వలే కేశవానంద భారతి కేసులో చర్చ అంత సైద్ధాంతిక ఉద్వేగంతో జరగలేదు. 1975 జూన్ 25న అత్యవసర పరిస్థితిని విధించారు. ఇందుకు దారి తీసిన తక్షణ కారణం రాజ్యాంగ సవరణలో పార్లమెంటు అధికారాలతో సంబంధం లేని ఘటన. ప్రధానమంత్రి ఇందిరాగాంధీ ఎన్నిక చెల్లదని అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పు అది. సుప్రీంకోర్టులో ఇందిర తరపున వాదించేందుకు నానీ పాలీ?వాలా అంగీకరించారు. క్రమబద్ధమైన విచారణలో అయితే పాలీ?వాలా తన కక్షిదారుకు న్యాయాన్ని సాధించడంలో సఫలమయివుండేవారనడంలో నాకు సందేహం లేదు. అయితే కీలక రాజ్యాంగ సవరణలతో సహా కొన్ని ఘటనలు వడివడిగా సంభవించాయి. అవి భారత్‌ను నియంతృత్వ వ్యవస్థగా మార్చివేశాయి. ఆ పరిస్థితుల్లో భారత ప్రజాస్వామ్యానికి ఏకైక రక్షణ న్యాయవ్యవస్థ. నిజం చెప్పాలంటే ప్రజల హక్కులను రక్షించడంలో న్యాయవ్యవస్థ విఫలమయింది. సుప్రీంకోర్టు చరిత్రకు ఏ మాత్రం ప్రతిష్ఠాకరం కాని తీర్పు ఎడిఎమ్ జబల్పూర్ కేసులో వెలు వడింది. దేశ పౌరులకు రాజ్యాంగంలో పొందుపరిచిన స్వేచ్ఛా హక్కులపై దాడిని జస్టిస్ హన్స్‌రాజ్ ఖన్నా మాత్రమే వ్యతిరేకించారు. సుప్రీంకోర్టు తీర్పుకు కట్టుబడి ఉండడానికి తిరస్కరించిన హైకోర్టు న్యాయమూర్తులు కొంత మంది ఉన్నారు. మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ జెఎస్ వర్మ, జస్టిస్ ఆర్‌కె టాంకా వారిలో ప్రముఖులు. 1967-77 సంవత్సరాల మధ్య దేశ చరిత్రను ధన్‌ఖర్, బిర్లా, రిజిజులు చదివే ఉంటారని నేను భావిస్తున్నాను. రెండు భిన్న విషయాలను ధన్‌ఖర్ కలగలిపివేశారు. రాజ్యాంగంలోని ప్రతీ లేదా ఏదైనా ఒక నిబంధనను పార్లమెంటు సవరించగలదాబీ ఆ సవరణ న్యాయ వ్యవస్థ సమీక్ష పరిధిలోకి రాదా అన్నది ఒక అంశం. 99వ రాజ్యాంగ సవరణను, జాతీయ న్యాయ నియామకాల కమిషన్ చట్టాన్ని కొట్టివేస్తూ సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు సరైనదేనా అన్నది రెండో అంశం. సుప్రీంకోర్టు కేశవానంద భారతి కేసులో తీసుకున్న నిర్ణయం సరైనదని, జాతీయ న్యాయనియామకాల కమిషన్ చట్టం కేసులో తప్పుడు నిర్ణయం తీసుకున్నదని అభిప్రాయపడేందుకు ఆస్కారమున్నది. నిజానికి న్యాయ శాస్త్ర పండితులు అనేక మంది ఇదే విధంగా అభిప్రాయపడుతున్నారు. పార్లమెంటు నిర్ణయమే సర్వోన్నతమైనదని గౌరవనీయ ఉపరాష్ట్రపతి చేస్తున్న వాదన అనేక ప్రశ్నలను లేవనెత్తుతున్నది. దురదృష్టవశాత్తు అవి ఒక సమాఖ్య, ప్రజాస్వామిక గణతంత్ర రాజ్యంగా భారత్ భావనను తిరస్కరించేవిగా ఉన్నాయి. న్యాయశాఖ మంత్రి చర్చను మరింత గందరగోళపరుస్తున్నారు. కొలీజియం వ్యవస్థ రద్దు కావాలని ఘోషిస్తున్న మంత్రి మహాశయుడు అందులో ప్రభుత్వానికి కూడా స్థానముండాలని డిమాండ్ చేస్తున్నారు! 'సమగ్ర పరిశీలన' పేరిట రాజ్యాంగాన్ని మార్చివేసేందుకు కుటిల ప్రయత్నాలు ప్రారంభమయ్యాయా? రాజ్యాంగ విధులు నిర్వర్తిస్తున్న మాన్యుల వాదనలు మన సమున్నత సంవిధానానికి ప్రమాద ఘంటికలుగా విన్పించడం లేదూ? న్యాయవ్యవస్థ నిర్ణయాల కంటే పార్లమెంటు నిర్ణయాలే సర్వోన్నతమైనవనే వాదనను అంగీకరించామనుకోండి. జరిగేదేమిటి? నేను కొన్ని ప్రశ్నలు అడుగుతాను: జమ్మూ-కశ్మీర్‌లో వలే ఒక రాష్ట్రాన్ని విభజించి, పలు కేంద్ర పాలిత ప్రాంతాలుగా ఏర్పాటు చేయడాన్ని మీరు ఆమోదిస్తారా?బీ వాక్ స్వాతంత్ర్యాన్ని, దేశంలోని ఏ ప్రాంతంలోనైనా నివసించే స్వేచ్ఛను, ఏ వృత్తినైనా ఆచరించే, ఏ వ్యాపారాన్ని అయినా చేసే స్వేచ్ఛను రద్దుచేయడాన్ని మీరు ఒప్పుకుంటారా?బీ స్త్రీ పురుషులను సమానంగా పరిగణించని, పార్సీలు, జైనులు, బౌద్ధులు, యూదులు, ఇతర మైనారిటీ వర్గాలకు రాజ్యాంగం హామీ ఇచ్చిన హక్కులను రద్దు చేయడాన్ని మీరు అంగీకరిస్తారా?బీ ఏడవ షెడ్యూలు నుంచి రాష్ట్ర జాబితాను తొలగించి, శాసన నిర్మాణాధికారాలు.

# బహుజనులను అణచివేస్తున్న మంత్రిని ఓడిస్తాం

- వనపర్తిలో అమలు కాని భారత రాజ్యాంగం
- ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న నియంత
- మంత్రి నిరంజన్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తిన రాచాల యుగంధర్ గౌడ్





వనపర్తి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 08(తీన్మార్ న్యూస్): మంత్రి పదవిలో ఉండి కంత్రి పనులు చేయిస్తూ బహుజనులను రాజకీయంగా అణచివేస్తున్న నిరంజన్ రెడ్డికి వచ్చే ఎన్నికల్లో చిత్తుగా ఓడిస్తామని బీసీ పొలిటికల్ జేఏసీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహం దగ్గర బాధిత సర్పంచులు, ఎంపిటిసిలతో కలిసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలో భారత రాజ్యాంగం అమలు చేయకుండా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నిరంజన్ రెడ్డి గత ఎన్నికల్లో ఎన్నికైన నాటి నుంచి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల వర్గాల పట్ల తీవ్రమైన వివక్ష చూయిస్తూ రాజకీయంగా అణచివేసే కార్యక్రమం చేపట్టారని, ముఖ్యంగా పార్టీ మారిన బహుజన ప్రజాప్రతినిధులపైనే కక్ష సాధింపు చర్యలకు పాల్పడటంపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్పంచ్, ఉప సర్పంచ్ లకు జాయింట్ చెక్ పవర్ కల్పించిన ప్రభుత్వం నిజంగా అక్రమాలు జరిగినట్లు రుజువైతే ఇద్దరినీ సస్పెండ్ చేయాలన్నారు. బహుజనుల పట్ల అనుసరిస్తున్న వైఖరి మార్చుకోకపోతే బహుజనలంతా కలిసి నిన్ను నియోజకవర్గం నుంచి తరిమేందుకు కూడా వెనకాడరన్న సంగతి గుర్తుంచుకోవాలని హితవు పలికారు. మంత్రి ఆదేశాలతో బీసీ వర్గానికి చెందిన తాడిపర్తి సర్పంచ్, చిలకటోనిపల్లి సర్పంచ్, పెద్దమందడి సర్పంచులను సస్పెండ్ చేసిన కలెక్టర్ కి మంత్రి ఆదేశాలతో అవినీతి అక్రమాలు చేసిన సర్పంచులు కనపడట్లేదా అని సూటిగా ప్రశ్నించారు. మంత్రి పదవిని అడ్డం పెట్టుకుని బినామీలతో అనేక అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని ప్రధాన పత్రికల్లో వార్తలు రావడంతో పాటు రాత పూర్వక ఫిర్యాదులు చేసినా కూడా మంత్రి అవినీతి అక్రమాలపై కనీస విచారణనైనా జరిపారా అని అధికారులను ప్రశ్నించారు. గతంలో కృష్ణానదిని ఆక్రమించారని ఆరోపణలను ఎదుర్కొన్న మంత్రి మీడియాను అక్కడికి తీసుకెళ్లి చూయిస్తానని ప్రగల్భాలు పలికి చివరి తోక ముడిచారని ఎద్దేవా చేశారు. నిజంగా మీకు చిత్తశుద్ధి ఉంటే మీరు తప్పు చేయకపోయి ఉంటే ఇప్పటికైనా స్టేట్ మీడియాను అక్కడికి తీసుకెళ్లాలని సవాలు విసిరారు. ఈ కార్యక్రమంలో పెద్దమందడి సర్పంచ్ వెంకటస్వామి సాగర్, చిలకటోని పల్లి సర్పంచ్ పద్మమ్మ, ముందరి తాండ సర్పంచ్ జయంతి, చీకటి చెట్టు తాండ సర్పంచ్ రాధాకృష్ణ, వనపర్తి కౌన్సిలర్లు వెంకటేష్, రాధాకృష్ణ, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, ఉపసర్పంచ్ అంజి, బీసీ పొలిటికల్ జేఏసీ నాయకులు అంజన్న యాదవ్, మహిందర్ నాయుడు, నాయకులు నరేష్, రామచంద్రయ్య గౌడ్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

# 15న జరిగే టెట్ పరీక్షలను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్





వనపర్తి జిల్లా ప్రతినిధి , సెప్టెంబర్ 08(తీన్మార్ న్యూస్): ఈనెల 15వ తేదిన జరిగే టెట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా విద్యా శాఖాధికారి ఆధ్వర్యంలో టెట్ పరీక్షల నిర్వహణ, ఏర్పాట్లపై జరిగిన సమన్వయ సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, టెట్ పరీక్షలను అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ పరీక్షలు 15వ తేదీన ఉదయము, మధ్యాహ్నం నిరవించడం జరుగుతుందన్నారు. ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి పరీక్ష, మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు రెండవ పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. వనపర్తి జిల్లాలో ఉదయం 7186 మంది విద్యార్థులు, మధ్యాహ్నం 5547 మంది పరీక్షలు రాయనున్నారు. ఈ పరీక్షల నిర్వహణకు జిల్లాలో ఉదయం 30 సెంటర్లు మధ్యాహ్నం కొరకు 25 సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నెల 15వ తేదిన నిర్వహించే పరీక్షలో హాజరయ్యే అభ్యర్థులు పరీక్ష ప్రారంభం కావడానికి ముందే పరీక్ష కేంద్రం లో ఉండాలని సూచించారు. ఉదయం 8.45 గంటల తరవాత ఎవరు వచ్చిన అనుమతించమని, అదేవిధంగా మధ్యాహ్నం 2.15 వరకు మాత్రమే పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారు. అభ్యర్థులు ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్ ఫోన్లు తీసుకు రావద్దని సూచించారు. ఆన్లైన్ ద్వారా హాల్ టికెట్ లు డౌన్ లోడ్ చేసుకున్నప్పుడు ఒకవేళ ఫోటో లేకుండా హాల్ టికెట్ డౌన్లోడ్ అయితే ఫోటో అతికించి గెజిటెడ్ అధికారితో సంతకం చేయించుకొని రావాలని విద్యార్థులను సూచించారు. విద్యార్థులకు గేటు దగ్గర పకడ్బందీగా చెకింగ్ నిర్వహించాలని ఆదేశించారు. పరీక్షల భద్రత కోసం పోలీసు శాఖ బందోబస్తు, 144 సెక్షన్ అమలు చేయాలని, జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

పరీక్షల పర్యవేక్షణకు జిల్లా స్థాయి అధికారులను నోడల్ అధికారులను నియమించినట్లు ఆయన తెలిపారు.

పరీక్షా కేంద్రములో విద్యుత్ శాఖ నిరంతరం విద్యుత్ సరఫరా జరగాలి. ప్రతి పరీక్ష కేంద్రంలో సిసి కెమెరాల నిఘా లోనే పేపర్లు తెరవాల్సి ఉంటుంది. మునిపాలిటీ నుంచి శానిటేషన్, తాగునీటి సరఫరా, మరుగుదొడ్ల నిర్వహణ ఏర్పాట్లు, పరీక్షా కేంద్రాల్లోని గదుల్లో లైట్లు, ఫ్యాన్ల ఏర్పాటుతో పాటు గాలి, వెలుతురు ఉండే విధంగా ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వైద్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిభిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆర్టీసీ అధికారులు పరీక్షా సమయాలను అనుసరించి ఆర్టీసీ బస్సులను సజావుగా నడపాలన్నారు. పరీక్షలు సజావుగా నిర్వహించే విధంగా ఇన్విజిలేటర్లకు, ఇతర సిబ్బందికి శిక్షణ బాగా ఇవ్వాలని ఆదేశించారు. ఈ సమన్వయ సమావేశంలో అదనపు కలెక్టర్ యస్. తిరుపతి రావు, జిల్లా విద్యా శాఖాధికారి నరహరి, గోవిందరాజులు, డిఎస్పీ ఆనంద్ రెడ్డి, అర్టిఒ రామేశ్వర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహా రెడ్డి, కలెక్టరేట్ పర్యవేక్షకుడు రమేష్ రెడ్డి, ప్రభుత్వ పరీక్షల నిర్వహణ అధికారి మధుకర్, ఆర్టీసీ, వైద్య ఆరోగ్యశాఖ, తరపున సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్దకాలంగా ఎదురుచూపు

- క్రమబద్ధీకరణకు నోచని సమగ్ర శిక్షా ఉద్యోగులు
- విద్యా శాఖ పరిధిలోని ఏడు విభాగాల్లో 27 వేల మంది సిబ్బంది
- ఏండ్ల తరబడి పనిచేస్తున్నా దక్కని కనీస వేతనాలు
- న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్



భువనగిరి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 08(తీన్మార్ న్యూస్): కేజీబీవీ, యూఆర్ఎస్‌ల్లో కాంట్రాక్టు ఉద్యోగులు ఏండ్ల తరబడి పనిచేస్తున్నా క్రమబద్ధీకరణకు నోచుకోలేదు 'విద్య మన హక్కు' 'అందరూ చదవాలి. అందరూ ఎదగాలి' అనే నినాదంతో ఏర్పడిన సర్వ శిక్షా అభియాన్‌లో దశాబ్ద కాలంగా పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనాలు అందని ద్రాక్షలా మారాయి. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం అమలు చేసి రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తున్నారు. విద్యా శాఖ పరిధిలో రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది సమగ్ర శిక్షా ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమ బాట పట్టారు.

రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 27 వేల మంది సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులున్నారు. విద్యా శాఖలో భాగమైన సమగ్ర శిక్ష కింద జిల్లా ప్రాజెక్టు ఆఫీసర్ (డీపీఓ) విభాగంలో డీఎల్ఎంటీ, ఎకౌంటెంట్స్, సిస్టమ్స్ ఎనాలసిస్టులు పనిచేస్తున్నారు. మండల్ రిసోర్స్ క్లస్టర్(ఎంఆర్‌పీ) విభాగంలో ఎంఐఎస్, సీఓఎస్, మెసెంజర్లు, ఐఆర్‌పీలున్నారు. క్లస్టర్ రిసోర్స్ సెంటర్ (సీఆర్‌పీ) విభాగంలో సీఆర్‌పీఎస్‌లు, పీఐటీలుంటారు. కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) విభాగంలో ఎస్ఓలు, సీఆర్‌టీలు, పీఈటీలు, నాన్‌టీచింగ్ సిబ్బంది ఉన్నారు.

అర్బన్ రెసిడెన్సియల్ స్కూల్స్ (యూఆర్‌సీ) విభాగంలో టీచర్స్, నాన్ టీచింగ్ సిబ్బంది పనిచేస్తున్నారు. వీటితో పాటు ఐఆర్‌పీ, డీటీఎల్ విభాగాలున్నాయి. వీటి పరిధిలో కూడా కాంట్రాక్టు ఉద్యోగులు ఉన్నారు. ఒక్కో కస్తూర్బా స్కూల్స్‌లో 12 మందికిపైనే పనిచేస్తున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా 2100 మంది పనిచేస్తున్నారు. వీరంతా విద్యా శాఖ పరిధిలో ప్రభుత్వ పాఠశాలలు, కస్తూర్బాగాంధీ స్కూల్స్‌లో చదువుతున్న విద్యార్థుల చదువులు, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్, మధ్యాహ్న భోజనం, విద్యార్థుల మాస్ ఎంట్రీ, స్కూల్ కాంప్లెక్స్ ఏజెండా తయారు చేసే వంటి పనులు చేస్తున్నారు. జిల్లా విద్యా శాఖ పరిధిలో వీరి సేవలు ఎంతో కీలకంగా ఉన్నాయి. టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది నియా మకాలన్నీ కూడా ప్రభుత్వ గైడ్‌లైన్స్ ప్రకారం జరిగినా ఇవ్వా ల్సిన సౌకర్యాలు అమలుకావడం లేదని వాపోతున్నారు.

**కనీస వేతనాలకు నోచని వైనం**

సమగ్ర శిక్షా ఉద్యోగులు కనీస వేతనాలకు నోచుకోవడం లేదు. వారి సగటు వేతనం రూ.19500/- మెసెంజర్లకు రూ.8 వేలు మాత్రమే అందుతున్నాయి. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం మినిమమ్ టైమ్ స్కేల్స్ అమలు చేయాల్సి ఉన్నప్పటికీ కావట్లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శ్రమ దోపిడికి గురవుతున్న తమకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. క్రమబద్ధీకరించాలి విద్యాభివృద్ధి కోసం ఎంతో కష్టపడి పనిచేస్తున్న కస్తూర్బాగాంధీ బాలికల స్కూల్స్‌లో 2009 నుంచి తక్కువ వేతనాలకే పనిచేస్తున్నాం. టెట్ క్యాలిఫై అయినా రోస్టర్ పాయింట్స్, రిజర్వేషన్లు, ఇతర నిబంధనల ప్రకారం నియమించబడ్డాం. మమ్మల్ని క్రమబద్ధీకరించే వరకు ఉద్యమాన్ని చేపడతామన్నారు.

**దశాబ్ద కాలంగా ఎదురు చూపు**

వారంతా దశాబ్ద కాలానికిపైగా క్రమబద్ధీకరణ కోసం ఎదురు చూస్తున్నారు. ఈ ఏడాది ఇతర శాఖల్లోని కాంట్రాక్టు ఉద్యోగుల్ని క్రమబద్ధీకరణ చేసిన సమయంలోనే కేజీబీవీ, యూఆర్‌సీలను కూడా క్రమబద్ధీకరణ చేస్తారని ఉద్యోగులు ఆశపడ్డారు. కస్తూర్బాగాంధీ బాలికల స్కూల్స్‌లో 2009 మంది టీచింగ్, నాన్ టీచింగ్ కాంట్రాక్టు సిబ్బందిని నియమించారు. టీచింగ్ సిబ్బందంతా కూడా టెట్ క్యాలిఫై అయిన వాళ్లనే రాత పరీక్ష పెట్టి నియమించారు. అదే విధంగా 2012లో యూఆర్‌సీ పరిధిలో నాన్ టీచింగ్ సిబ్బందిని నియమించారు. కేజీబీవీ, యుఆర్‌సీ కాంట్రాక్టు సిబ్బందిని క్రమబద్ధీకరణ చేయాలని వారు ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నారు. అనేక పర్యాయాలు విద్యా శాఖ మంత్రితో పాటు విద్యా శాఖ ఉన్నతాధికారులను కలిసి విన్నవించారు.

**న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి**

- మధురనేని

తెలంగాణ సమగ్ర శిక్షా కాంట్రాక్టు సిబ్బంది న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తాం. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా విద్యా శాఖ పరిధిలో పనిచేస్తున్న 27 వేల మంది సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించి, కనీస వేతనం అమలుచేయాలి. సమగ్ర శిక్ష, కేజీబీవీ, యూఆర్ఎస్‌లను విద్యా శాఖలో విలీనం చేసి కాంట్రాక్టు ఉద్యోగుల్ని రెగ్యులరైజ్ చేయాలి. మహిళా ఉద్యోగులందరికీ వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులు ఇవ్వాలనీ డిమాండ్ చేశారు.

# మండలంలో ఎమ్మెల్యే కందాళ విస్తృత పర్యటన

- మృతులకు నివాళులర్పించిన ఎమ్మెల్యే
- పలు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత





కూసుమంచి, సెప్టెంబర్ 08(తీన్మార్ న్యూస్): పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి శుక్రవారం మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా తురకగూడెం గ్రామంలో అనారోగ్యంతో మరణించిన బోల్లం వెంకటమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. గట్టుసింగారం గ్రామంలో మృతి చెందిన నెల్లూరి కిషన్ రావు పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. చేగొమ్మ గ్రామానికి చీర్రా గాంధీ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించిన గాంధీ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే మండల కేంద్రంలో ఇటీవల మరణించిన కొక్కిరేణి మల్లమ్మ చిత్ర పటానికి పూలమాలలు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుల కుటుంబాలకు దహన సంస్కార కోసం ఒక్కో కుటుంబానికి రూ. 10,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. అయన వెంట డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, ఎంపీపీ భానోత్ శ్రీనివాస్ నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేముల వీరయ్య, ప్రధాన కార్యదర్శి ఎండీ ఆసిఫ్ పాషా, తురకగూడెం సర్పంచ్ కన్నెబోయిన కౌసల్య లింగయ్య, నెల్లూరి వీరభద్రం, కూసుమంచి గ్రామశాఖ అధ్యక్షుడు కొక్కిరేణీ సీతారాములు, చాట్ల పరశురాం, అర్వపల్లి ఉపేందర్, కొమ్ము వెంకటేశ్వర్లు, మల్లెబోయిన ఉప్పయ్య, నలగాటి నాగయ్య, తదితరులు ఉన్నారు.



# భారీ కొండచిలువను పట్టిన స్నేక్ సొసైటీ కృష్ణసాగర్ బృందం

పెబ్బేరు, సెప్టెంబర్ 08(తీన్మార్ న్యూస్): పెబ్బేరు మండల కేంద్రంలో గ్రామ శివారులో బత్తుల ఆనంద్ కుమార్ వ్యవసాయ పొలంలో పెద్ద కొండ చిలువను చూసి భయానికి గురైన రైతు ఒక క్షణం తర్వాత తేరుకొని పెబ్బేరు గ్రామ యువకులైన వెంకటేష్ కు సమాచారం చేరవేయగా వనపర్తి జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ విభాగంలో పనిచేస్తున్న కృష్ణసాగర్ హెూంగార్డుకి ఫోన్ ద్వారా తెలియజేశాడు. కృష్ణ సాగర్ వెంటనే తన బృందంతో కలిసి పెబ్బేరుకు చేరుకొని వెళ్లి చూడగా10 సీట్ల పొడవు12 కేజీల బరువు గల పెద్ద కొండచిలువను గుర్తించిన సాగర్ అప్పటికే 2 కుందేళ్లను వేటాడి చంపి తిని పడుకొని ఉన్న కొండచిలువను కష్టం మీద బంధించారు.

కృష్ణ సాగర్ మాట్లాడుతూ రైతులు వ్యవసాయ పొలంలో వేసుకున్న వేరుశనగ విత్తనాలను తినడానికి వచ్చిన కుందేళ్ళను చంపి తినేస్తూ రైతులకు ఎంతో మేలు చేస్తుంటాయి తెలిపారు. పెద్ద పామును చూడడానికి తరలివచ్చిన రైతులకు గ్రామ యువకులకు పాముల




పైన అవగాహన జాగ్రత్తల కల్పించి

బంధించిన కొండచిలువను అటవీశాఖ డిఎఫ్ఓ నవీన్ రెడ్డి సూచన మేరకు శ్రీశైలం ఫారెస్ట్ లో వదిలి వేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి, గోపాల్, సందీప్, నరేష్, రమేష్, భాను ప్రకాష్, గ్రామ ప్రజలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పలువురిని పరామర్శించిన రాంరెడ్డి శ్రీ చరణ్ రెడ్డి





పాలేరు, సెప్టెంబర్ 08(తీన్మార్ న్యూస్):.యువజన కాంగ్రెస్ నాయకుడు రాంరెడ్డి శ్రీ చరణ్ రెడ్డి శుక్రవారం తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబాలను పరామర్శించారు. పాతర్లపాడు గ్రామంలో మృతి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జడల సత్యం పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎర్రగడ్డ గ్రామంలో రోడ్ ప్రమాదంలో గాయపడిన మద్యాల ఉపేందర్ ను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. అదే సమయంలో వారు కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని ధైర్యంగా ఉండాలని సూచించారు. అలాగే సీతారామపురం గ్రామానికి చెందిన గొల్లపూడి వెంకన్న అనారోగ్యంతో



బాధపడుతున్న విషయం తెలుసుకున్న రాంరెడ్డి శ్రీ చరణ్ రెడ్డి ఆయనను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. అయన వెంట తిరుమలాయపాలెం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, జడ్పిటిసి బెల్లం శ్రీనివాస్, బెల్లం ప్రతాప్, శ్రీధర్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎర్రబోలు శ్రీను, పులకాని శ్రీనివాసరావు, తాళ్ళచెరువు ఉపసర్పంచ్ భూక్య సురేష్ నాయక్, భానోత్ హరినాథ్, పులకాని శ్రీను, రావూరి శ్రీను, వినోద, అశోక్, తదితరులు ఉన్నారు.

### రైతులతో ,కూలీలతో మాట మంతి

తిరుమలాయపాలెం పర్యటన సందర్భంగా కూలీలు కనిపించడంతో కారు ఆపి దిగి వారితో కొద్దిసేపు ముచ్చడించాడు. రైతులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన రైతు డిక్లరేషన్ గురించి వివరించారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు ఆనందంగా లేరని దుయ్యబట్టారు. రైతు రాజ్యం కాంగ్రెస్తోనే సాధ్యమని తెలిపారు. అలాగే కూలీలకు వారికి వస్తున్న రోజువారి కూలి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూలీలతో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఆశీర్వదించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం కూలీల కోసం ఎంతో చేసిందని అధికారంలోకి వస్తే పేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు.

# బీఆర్ఎస్ లోకి పలు కుటుంబాలు చేరిక

**- కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే కందాళ**

**-సంక్షేమ పథకాలకు ఆకర్షితులై 34 కుటుంబాలు చేరిక**

**- ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి**





కూసుమంచి, సెప్టెంబర్ 08(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలు కుటుంబాలు పార్టీలోకి వస్తున్నారని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలో మరిన్ని చేరికలు ఉంటాయని అన్నారు. శుక్రవారం కూసుమంచి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సమక్షంలో వివిధ పార్టీలకు 34 కుటుంబాలను బీఆర్ఎస్ పార్టీ కండువాను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడ లేవని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని, రాబోయే ఎన్నికల్లో తప్పకుండా బీఆర్ఎస్ విజయం సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. పాలేరులో కూడా గులాబీ జెండానే ఎగురుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి ఎంపీపీ భానోత్ శ్రీనివాస్ నాయక్, మండల అధ్యక్షుడు వేముల వీరయ్య, ప్రధాన కార్యదర్శి ఎండీ ఆసిఫ్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# హెూంగార్డు రవీందర్ ది కచ్చితంగా ప్రభుత్వం హత్యనే

**- మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కావలి రవి**

మక్తల్, సెప్టెంబరు 08(తీన్మార్ న్యూస్): అమరచింత మండలం, కాంగ్రెస్ పార్టీ మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కావలి రవి మాట్లాడుతూ తెలంగాణ రాకముందు విద్యార్థులను నిరుద్యోగులను రైతులను రెచ్చగొట్టి చంపారు వచ్చాక కష్టపెట్టి చంపుతున్నారు. రైతులకి గిట్టుబాటు ధర లేక రైతులు ఆత్మహత్య, ఉద్యోగులకి జీతాలు ఇవ్వక ఉద్యోగులు ఆత్మహత్యలు,

మీ పాలనలో ఎవరు బాగుపడ్డరు కేసీఆర్ నీ కుటుంబం తప్పా హెూంగార్డు రవీందర్ కుటుంబం ని ప్రభుత్వం అన్ని విదలుగా ఆదుకోవాలి అని కావలి రవి ప్రభుత్వం ని డిమాండ్ చేశారు.



అమరచింత మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ కార్యదర్శి గడ్డం శ్రీకాంత్, లక్ష్మన్న, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన అభివృద్ధి బి ఆర్ ఎస్ తోనే సాధ్యం

**- బీఆర్ఎస్ లో చేరిన సిపిఎం పార్టీ అనుబంధ సంఘ నాయకులు**

**- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి**

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 08 (తీన్మార్ న్యూస్): రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై

యాచారం మండలంలోని చింతుళ్ళ(చిన్నతుండ్ల) గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎంపీ నరసింహ, పార్టీ మాజీ కార్యదర్శిలు ఎంపి జంగయ్య, సామియల్, వార్డు సభ్యుడు ఎదుటి వెంకటేష్ వివిధ పార్టీలకు చెందిన 50మంది నాయకులు, కార్యకర్తలతో కలిసి భారత రాష్ట్ర సమితి పార్టీలో పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సమక్షంలో మండల, గ్రామ శాఖల ఆధ్వర్యంలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ



రాబోయే ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టనున్నారని అన్నారు. నియోజక వర్గంలో బీఆర్ఎస్ పార్టీకి తిరుగులేని ఆదరణ లభిస్తుందని అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో దూసుకుపోతుందని వివరించారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని తెలిపారు.

# విద్యారంగ సమస్యలపై పోరాటం చేతకాక పోరాడేవారిపై భౌతిక దాడులా..!

**- విద్యార్థులా.! అరాచక శక్తులా..!**

**- ఎస్ఎఫ్ఐ ప్లీనరీ సమావేశాలు అడ్డుకునేందుకు ఎబివిపి కుట్ర**

**- సంగారెడ్డిలో ఎస్ఎఫ్ఐ నాయకులపై ఎబివిపి దాడి.**

**- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తల పగలగొట్టి, కర్రలతో తీవ్రంగా దాడి**

**- ఎబివిపి దాడిని ఖండించండి - ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి ప్రవీణ్**



ఖమ్మం జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 08(తీన్మార్ న్యూస్): సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నేటి నుండి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు జరుగుతున్నాయి. విద్యారంగ సమస్యలపై పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ ఎదుగుదల ఓర్వలేని మతోన్మాద ఎబివిపి ఈ సమావేశాలు అడ్డుకునేందుకు పక్కా ప్రణాళికతో కర్రలతో, రాళ్ళతో దాడి చేశారు. ప్లీనరీ ఎర్పాట్లులలో జెండాలు, బ్యానర్స్ కడుతుంటే కావాలని గోడవ సృష్టించి రాళ్ళతో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమేష్ పై దాడి చేశారు. రమేష్ తో పాటు జిల్లా నాయకత్వం పై తీవ్రంగా దాడి చేశారు. సామాన్య ప్రజలను సైతం బెంబేలెత్తించారు. పార్క్ చేసిన ఆటోను సైతం ధ్వంసం చేశారు. రమేష్ పై రాళ్ళతో దాడి చేసి తలపగలగోట్టారు. విద్యార్థి సంఘం పేరుతో ఎబివిపి ఆరాచకాలు సృష్టిస్తుంది. ఆ దాడిని ఖండిస్తూ రాష్ట్ర వ్యాప్త పిలుపు సందర్భంగా కరీంనగర్ జిల్లా కేంద్రంలో శాంతియుతంగా నిరసన కార్యక్రమాన్ని చేస్తున్న కరీంనగర్ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్ పైన జిల్లా నాయకత్వం పైన కూడా దాడి చేసి గాయపరిచారు విద్యార్థి సమస్యలపై చేతనైతే పోరాడాలి, కానీ పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ పై దాడి చేసి ఎదుగుదలను అడ్డుకోవాలని అనుకుంటే చరిత్రలో ఎం జరిగిందో ఎబివిపి తెలుసుకోవాలి.



సమాజంలో ప్రజల కోసం పని చేసే వారిని తయారు చేయాలి కానీ ఆరాచకలు సృష్టించేవారిని కాదు. ఎబివిపి ఎస్ఎఫ్ఐ నాయకులపై చేసిన ఈ దాడిని ప్రజాస్వామిక వాదులు, మేధావులు, అభ్యుదయ శక్తులు ఖండించాలని ఎస్ఎఫ్ఐ పిలుపునిస్తుంది. ఆరాచకం సృష్టిస్తున్న ఎబివిపి గుండాలను శిక్షించాలని ఎస్ఎఫ్ఐ కోరుతుంది. తెలంగాణ రాష్ట్రంలో తమ అస్థిత్వం కాపాడుకోవడం కోసం ఎబివిపి ఇలాంటి దాడులు చేస్తోంది. ఎబివిపి దాడిని ఖండిసస్తున్నామని జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ తెలిపారు.

# వడగండ్ల వర్షాల మూలంగా నష్టపోయిన రైతంగానికి నష్టపరిహారం చెల్లించాలి

**- డిప్యూటీ తాసిల్దార్ కి వినతిపత్రం**



యాచారం, సెప్టెంబర్ 08(తీన్మార్ న్యూస్): భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఐఎం ఆధ్వర్యంలో యాచారం మండల పరిధిలోని మంతన్ గౌరెల్లి కేసితండా గ్రామాల్లో మార్చి16 నాడు భారీ వడగండ్ల వాన కురిసి దాదాపు 610 రేకుల ఇండ్లు పూర్తిగా ధ్వంసం అయింది. తక్షణమే బాధితులను ఆర్థికంగా సహకరించాలని డిప్యూటీ తాహశీల్దార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల నాయకులు మాజీ ఎంపీటీసీ తావు నాయక్, నానక్ నగర్ సర్పంచ్ దంతుక పెద్దయ్య మాట్లాడుతూ మార్చి 16 నాడు మంతన్ గౌరెల్లి కేసి తండా గ్రామాల్లో భారీ వడగండ్ల వాన కురిసి దాదాపు 610 రేకుల ఇండ్లు పూర్తిగా ధ్వంసం అయినవి ఇంట్లో ఉన్న సరుకులు, వస్తువులు, టీవీ, ఫ్రిజ్లు అన్ని ధ్వంసం అయినవి అని అన్నారు. ఒక ఇంటికి దాదాపు లక్షల రూపాయలల్లో నష్టపోయారని వీళ్లు మొత్తం ఎస్టి, ఎస్సి, బిసి, మైనార్టీ కులాలకు చెందిన నిరుపేదలు,గ్రామానికి పరిశీలించడానికి వచ్చిన స్థానిక ఎమ్మెల్యే, ఆర్డిఓ, తాహశీల్దార్ బాధితులను తక్షణమే ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కానీ ఇప్పటి వరకు బాధితులకు ఎలాంటి ఆర్థిక సహాయం అందలేదు అని అన్నారు. బాధితుల కుటుంబం వర్షానికి చాలా ఇబ్బందికి గురవుతున్నారు ఎక్కడ ఉండాలో ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితిలో ఉన్నారు. గతంలో కూడా మా పార్టీ ఆధ్వర్యంలో తాహశీల్దార్ కి, ఆర్డిఓకి, జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చారు. ఈ రోజు డిప్యూటీ తాహశీల్దార్ త్వరలోనే మీకు ఆర్థిక సహాయాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఇస్తే అభినందిస్తామని స్వాగతిస్తామని అన్నారు. ఇవ్వని యెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను చైతన్యం చేసి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని డిమాండ్ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సభ్యులు చందునాయక్, నాయకులు మేడిపల్లి నరసింహ, రాము, బాధితులు, కోటియ, పంతు, లింగ, నరసింహ, శంకర్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అంతర్ జిల్లా పోలీసు అధికారుల సమావేశం

**- నార్కట్ పల్లి వేదిక గా సమావేశం ఏర్పాటు**

**- పాల్గొన్న వివిధ స్థాయి హెూదా అధికారులు**





నల్లగొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 08(తీన్మార్ న్యూస్): రానున్న 2023 అసెంబ్లీ ఎన్నికల కు సంబంధించి అంతర్ జిల్లా నియోజకవర్గ స్థాయి పోలీస్ నోడల్ ఆఫీసర్ ల అధ్యక్షతన అన్ని బోర్డర్ పోలీస్ స్టేషన్ ల సంబంధిత పోలీస్ అధికారులతో నార్కట్ పల్లి లో సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో ఎలక్షన్స్ కు సంబంధించిన నియోజక వర్గాల కు, నియోజక వర్గాల కు మధ్య బోర్డర్ చెక్ పోస్ట్ ల గురించి, అక్రమ రవాణా చెక్ పోస్ట్ ల గురించి, అంతర్ రాష్ట్ర అస్తి నేరస్థుల వివరాల గురించి, మీడియా సమావేశాల గురించి, ఎన్నికల రోజు కు 48 గంటల ముందు నియోజకవర్గాలలో గల బయట వ్యక్తుల సమాచారం గురించి, బోర్డర్ లలో వున్న అందరూ పోలీస్ అధికారులు ఎన్నికల నోడల్ ఆఫీసర్ ల సహాయంతో తెలియజేసుకోవాలని సూచించారు.

ఈ సమావేశంలో ఆయా నియోజకవర్గ పోలీస్ నోడల్ అధికారులు నల్గొండ డిఎస్పి శ్రీధర్ రెడ్డి, చౌటుప్పల్ ఏసిపీ మొగులయ్య, సూర్యాపేట డిఎస్పి నాగభూషణం, వీరితో పాటు శాలిగౌరారం సర్కిల్ ఇన్స్పెక్టర్ రాఘవరావు, నార్కట్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేష్, చండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట్,

నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ శివ శంకర్, చౌటుప్పల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దేవేందర్, మరియు నార్కట్ పల్లి, చిట్యాల, మునుగోడు, చండూరు, శాలిగౌరారం, కేతేపల్లి, సూర్యాపేట రూరల్, తిరుమలగిరి, నాగారం, తుంగతుర్తి, అర్వపల్లి, మోత్కూరు, నారాయణపురం, రామన్నపేట, అడ్డగుడూరు పోలీస్ స్టేషన్ ల ఎస్సై లు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న వారికి ఆర్థిక సాయం

**- అదుకున్న మేఘారెడ్డి యువసేన**

**- పలు రకాల సేవా, సహాయక కార్యక్రమాలు**





పెబ్బేరు, సెప్టెంబర్ 08(తీన్మార్ న్యూస్): మండలంలోని బునియాదిపురం గ్రామంలో ఈరపాగ ఎల్లయ్య పెరాలసిస్, వచ్చి గత కోన్ని రోజుల నుంచి ఇబ్బంది పడుతున్నాడు అలాగే ఎండి.అనీఫాబేగం కు మోకాలు ఫ్రాక్చర్ అయిన ఈనిరుపేద కుటుంబాల గురించి విషయం తెలుసుకొని, బునియాదిపురం గ్రామ మాజీ సర్పంచ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్ మేఘారెడ్డి దృష్టికి తీసుకువెల్లగా మానవతా హృదయంతో స్పందించిన వనపర్తి నియోజకవర్గ నేత మేఘారెడ్డి ఎండి.అనీఫా కు రూ.5000/- రూపాయలు, ఈరపాగ ఎల్లయ్య కు రూ.5000/- రూపాయలు నేడు గ్రామ యువకుల ద్వారా అందచేయించారు. మేఘారెడ్డి ఆపద సమయంలో అడిగిన వెంటనే తమకు చేసిన ఈ సహాయానికి గ్రామ మాజీ సర్పంచ్ వెంకటేష్ సాగర్, బాధిత కుటుంబాలతో పాటుగా, గ్రామ యువకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గ్రామ మాజీ సర్పంచ్ వెంకటేష్ సాగర్, గ్రామ అధ్యక్షుడు నాగన్న, గ్రామయూత్ అద్యక్షుడు బొగ్గుల సురేష్, ఆంజనేయులు, రాముడు యాదవ్, బుచ్చిబాబు సాగర్, శివరాజ్, అంజి సాగర్, చంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతి ప్రభుత్వం నిర్ణయం హర్షం

**– కృతజ్ఞతలు తెలిపిన రజక సేవ సమితి అధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య**



రామన్నపేట, సెప్టెంబర్ 08(తీన్మార్ న్యూస్): చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలనీ యాదాద్రి భువనగిరి జిల్లా రజక సేవా సమితి అధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య హర్షం వ్యక్తం చేశారు. రామన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి మరియు జయంతులను ప్రభుత్వం అధికారికంగా వారి కార్యక్రమాలు చేయాలని ప్రభుత్వం ప్రకటించిన వారి కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రభుత్వానికి అదేవిధంగా వారి తెలంగాణ ఆత్మగౌరవంగా ఉన్నటువంటి వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్ బండి పై వారి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి వారు విజ్ఞప్తి చేస్తున్నారు. అదేవిధంగా పదో తారీకు జరిగే ఈ నెల పదో తారీకు వర్ధంతి కార్యక్రమాన్ని అన్ని గ్రామాల రజకులందరూ వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించాలని, ప్రతి మండల కేంద్రంలో వారి చిత్రపటాల పూలమాలలు వేసి ఆయా గ్రామ కమిటీలు మండల కమిటీలు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని వారు కోరారు.

# పారిశుధ్య కార్మికురాలు గంధం గోవిందమ్మ కుటుంబానికి హార్ధిక సహాయం

**– చేయూత నిచ్చిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి**



పెబ్బేరు, సెప్టెంబర్ 08(తీన్మార్ న్యూస్): కంచిరావుపల్లి గ్రామానికి చెందిన పారిశుద్ధ కార్మికురాలు గంధం గోవిందమ్మ నిన్న ఉదయం హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ అనారోగ్యంతో చనిపోయిన విషయం తెలుసుకున్న వనపర్తి నియోజక వర్గ బిఆర్ఎస్ ఎన్నికల సమన్వయ కర్త ప్రమోద్ రెడ్డి సహాయంతో రూ.10.000/- రూపాయలు ఆర్థిక సహాయాన్ని కంచిరావుపల్లి బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు వెళ్లి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.

# మక్తల్ ఏరియా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సమావేశం

**– పాల్గొన్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి**



మక్తల్, సెప్టెంబరు 08(తీన్మార్ న్యూస్): మక్తల్ నియోజకవర్గం కేంద్రంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అభివృద్ది కమిటీ సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పాల్గొని పలు రకాలు అభివృద్ధి పనులు, సమస్యలు గుర్తించి వాటిపై చర్చలు జరిపి, సమస్యల పరిష్కారం కోసం ఎలాంటి చర్యలు తీసుకోవాలని అని సుదీర్ఘ సమావేశం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సూపరిడెంట్ చక్రధర్ గౌడ్, డాక్టర్ పార్వతి, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ నవీన్ రెడ్డి, డాక్టర్ రాజన్న, డాక్టర్ శిల్ప, డాక్టర్ వినీత, జూనియర్ అసిస్టెంట్ యాదగిరి, మునవర్ అలీ, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఏబివిపి గుండాల దాడిని ఖండిస్తున్నాం

**– ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసుల నరేష్**



ఆలేరు, సెప్టెంబర్ 08(తీన్మార్ న్యూస్): మండల కేంద్రంలోని విలేకరుల తో మాట్లాడుతూ గురువారం రాత్రి సంగారెడ్డి జిల్లాలో ఈనెల 8 నుండి 10 వరకు జరగనున్న భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), తెలంగాణ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలను జయప్రదం చేయడము కోసం బ్యానర్లు కడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకత్వం పైన దాడి చేసి చంపే ప్రయత్నం చేసినా ఏబివిపి గుండాల దాడిని ఖండిస్తున్నామని ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ కార్యదర్శి కాసుల నరేష్ మండిపడ్డారు. రంగారెడ్డి జిల్లా నాయకత్వం తలలపైన పదునైన కత్తులతో దాడిచేసిన ఏబివిపి నాయకులు సైద్ధాంతికంగా ఎదుర్కొనే దమ్ము లేక ఎస్ఎఫ్ఐ నాయకులపైన దాడిలను చేస్తున్నారని దాడి చేసిన గూండాల పై చట్ట ప్రకారం కేసులు పెట్టాలని ప్రజాస్వామిక వాదులు ఖండించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కందుల నాగరాజు, మండల ఉపాధ్యక్షులు కంతి విక్రమ్, కాముని ప్రణయ్, ఉదయ్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ పత్రాల పంపిణీని విజయవంతం చేయాలి

**– పిఎసిఎస్ చైర్మన్ మల్లేష్ గౌడ్**



ఆలేరు, సెప్టెంబర్ 08(తీన్మార్ న్యూస్): ఆలేరు పట్టణంలోని దొంతిరి సోమిరెడ్డి గార్డెన్ లో నిర్వహించే నియోజకవర్గ రైతు రుణమాఫీ పత్రాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిఎసిఎస్ చైర్మన్ మొగుల గాని మల్లేష్ గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి హాజరుకానున్నారు. ఈ కార్యక్రమానికి పిఎసిఎస్ డైరెక్టర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, అధిక సంఖ్యలో రైతులు సకాలంలో హాజరుకావాలని ఆయన తెలిపారు.

# 13న మక్తల్ కు మంత్రి హరీష్ రావు రాక



మక్తల్, సెప్టెంబర్ 08(తీన్మార్ న్యూస్): ఈనెల 13న మక్తల్ పట్టణంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు పర్యటిస్తున్నారని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి తెలిపారు.

ఈ సందర్భంగా కర్నే, రోడ్డు ప్రకృతి వనం సమీపంలో 150 పడకల ఆసుపత్రికి, రాయచూర్ రోడ్డు సబ్ స్టేషన్ సమీపంలో ఫైర్ స్టేషన్ కోసం శంకుస్థాపన స్థలాన్ని పరిశీలించారు. నారాయణపేట జిల్లా కలెక్టర్ శ్రీ కోయహర్ష, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అభ్యర్థులకు న్యాయం చేయాలి

జగిత్యాల: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ ఉద్యోగాల నియామకాల్లో అవకతవకలకు పాల్పడుతున్నారంటూ పోలీస్ అభ్యర్థులకు మద్దతుగా వారికి న్యాయం చేయాలని జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని జగిత్యాల జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గుండ మధు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులు జగిత్యాల కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు మధు మాట్లాడుతూ పోలీసు నియామకాల్లో హైకోర్టు తీర్పు ప్రకారం మల్టిపుల్ ప్రశ్నలకు ఏడు మార్కులు కలిపి మెయిన్స్‌కు అను మతించాలని డిమాండ్ చేశారు. రన్నింగ్ అర్హత పొంది లాంగ్ జంప్‌లో అనర్హులైన వారికి కూడా మెయిన్స్‌కు అనుమతించాలన్నారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ కార్యాలయ సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాపురెడ్డి, సింహరాజు ప్రసాద్, నేహాల్, బీరం రాజేష్, కట్ట శివ, రియాజ్, మొగిలి, విజయ్, పవన్, నాగేంద్ర, భార్గవ్, శివ తదితరులు ఉన్నారు.

## విపణికి భారీగా 'ఎర్ర బంగారం'

ఖమ్మం వ్యవసాయం, న్యూస్‌టుడే: ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌కుఎర్ర బంగారం పోటెత్తింది. సుమారు 35 వేల బస్తాలు రావటంతో యార్డు ఎండు మిరపతో కళకళలాడింది. ఈ సీజన్‌లో ఇంత పెద్ద మొత్తంలో నిల్వలు రావటం ఇదే తొలిసారి. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, నల్గొండ, సూర్యాపేట, ఏపీలోని పూర్వ కృష్ణా, గుంటూరు జిల్లాల నుంచి రైతులు తమ పంటను ఇక్కడకు తెచ్చి విక్రయిస్తున్నారు. తెల్లవారు జామునుంచే యార్డు నిల్వలతో నిండిపోతోంది. క్వింటా గరిష్ఠ ధర రూ.19,700, కనిష్ఠ ధర రూ.17,000, నమూనా ధర రూ.18,500 పలికింది.ఏసీ మిరప సైతం సుమారు 1,500 బస్తాల సరకు వచ్చింది. క్వింటా గరిష్ఠ ధర రూ.19,000,

## పైసా ఖర్చుల లేకుండా కంటి పరీక్ష

విద్యానగర్: కరీంనగర్‌లోని ఇందిరానగర్ 42వ డివిజన్ పరిధిలో గల అంబేదర్ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని ఆయన కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్, మేయర్ సునీల్‌రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అంబేదర్ చిత్రపటానికి పూలమాలలు వేసి,కంటి పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందని తెలిపారు. పేదలకు ఉచితంగా రేషన్ బియ్యం అందించే దిశగా ఆలోచిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే దిశగా దేశంలో ఎకడా లేని విధంగా ప్రధాన, ప్రాథమిక, సామాజిక దవాఖానలతో పాటుబస్తీ దవాఖానలను ఏర్పాటు చేశామన్నారు. దృష్టి లోపంతో ఎవరూ ఇబ్బందులు పడకుండా కంటివెలుగు కార్యక్రమాన్ని చేపట్టామని, మొదటి విడతలో జిల్లాలో 5 లక్షల 49 వేల మందికి పరీక్షలు నిర్వహించి సుమారు 76వేల మందికి కళ్లద్దాలను అందించామని, 7800 మందికి ఆపరేషన్ చేశామని గుర్తు చేశారు. రెండో విడుత వంద పనిదినాలు కార్యక్రమ నిర్వహణకు ప్రణాళిక రూపొందించుకున్నట్లు తెలిపారు. పేదలకు పైసా ఖర్చు లేకుండా వారి వద్దకే వెళ్లి కంటి పరీక్షలు నిర్వహించడంతో పాటు రీడింగ్ అద్దాలను పరీక్షలు పూర్తయిన ఐదు నిముషాలలోపే అందిస్తామన్నారు. సమస్య ఎకువగా ఉంటే ప్రిసైబ్డ్ కళ్లద్దాలను శిబిరం నుండే ఆర్డర్ చేస్తారని, ఆశా, ఏఎన్ఎంల ద్వారా ఇంటికే పంపించనున్నట్లు వివరించారు. ఆపరేషన్ అవసరమైన వారిని దవాఖానలకు పంపిస్తామన్నారు. డివిజన్‌లో శిబిరానికి హాజరుకాలేని వారు ఆధార్‌కార్డు సహాయంతో మరోచోట కూడా పరీక్షలు చేయించుకోవచ్చని సూచించారు.

# ఇక్కడా అదే ముప్పు.. కలగాలి కనువిప్పు



నిర్మల్ :'సికింద్రాబాద్‌లోని ఓ మాల్‌లో తాజాగా చోటుచేసుకున్న అగ్నిప్రమాద ఘటనలో ముగ్గురు మంటల్లో కాలిబూడిదయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇది చర్చకు దారితీసింది. అగ్నిమాపక సిబ్బంది రోజంతా తీవ్రంగా శ్రమిస్తేగాని మంటలను అదుపుచేయలేని పరిస్థితి. ప్రజలు చుట్టుపక్కల ఇళ్లు, భవనాలను ఖాళీచేసి పరుగులు తీశారు. చిన్నపాటిగా మొదలైన ఈ ప్రమాదం తీవ్ర ప్రభావాన్నే చూపింది.' నిర్మల్ జిల్లాలోనూ పలు షాపింగ్ కాంప్లెక్స్‌లు, మాల్స్, అపార్ట్‌మెంట్లు, ఆసుపత్రులు కనీస నిబంధనలు పాటించకుండానే నిర్వహిస్తున్నారు. ఇరుకైన భవనాల్లో ఇబ్బందికరంగా కొనసాగిస్తున్నారు. ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే మంటలు సులభంగా వ్యాపించేందుకు ఆస్కారం ఉండటంతో స్థానికుల్లోనూ భయాందోళన కలుగుతోంది. జిల్లాకేంద్రంలోని ఓ అందమైన భవనం. అద్దాలు, రంగురంగుల విద్యుద్దీపాలతో చూడగానే ఆకట్టుకుంటుంది. అందులో షాపింగ్ చేయాలని ఉవ్విళ్లూరుతారు. అయితే.. ఏదైనా అనుకోని విపత్తు ఏర్పడితే అందులోంచి బయటపడటం అంత సులభం కాదు. బయటకు రావడానికి, లోపలకు వెళ్లడానికి ఒకేదారి ఉంటుంది. మంటలు వ్యాపిస్తే ఆర్పేందుకు అగ్నిమాపక శకటం దాని చుట్టూ తిరగలేదు. ఇది కేవలం ఉదాహరణ మాత్రమే. ఇలాంటి భవనాలు రోజురోజుకూ విస్తరిస్తున్నాయి. బహుళ అంతస్థుల భవనాలు నిర్మించే సమయంలో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు విధిగా పాటించాలి. భవిష్యత్తులో ఎప్పుడైనా అగ్నిప్రమాదం జరిగినా, అనుకోని సంఘటన ఎదురైనా సులభంగా ఎదుర్కొనేందుకు వీలుగా వీటిని సూచించారు. అగ్నిమాపకవాహనం భవనం నాలుగు వైపులా సునాయాసంగా తిరిగే అవకాశముండాలి. అగ్నినిరోధక పరికరాలు అందుబాటులో ఉండాలి. ఒకే మార్గం కాకుండా రెండు, అంతకన్నా ఎక్కువ మార్గాలు ఏర్పాటు చేయాలి. దీనివల్ల ఏదైనా ప్రమాదం జరిగినా బాధితులు సులువుగా బయటకు వచ్చే అవకాశం ఉంటుంది. ఒకే మార్గం ఉంటే తోపులాటలు జరిగి ప్రమాద తీవ్రత పెరుగుతుంది. అయితే.. జిల్లాలో ప్రస్తుతం ఉన్న చాలా భవనాల్లో ఇలాంటి ఏర్పాట్లు లేవు. కొన్ని షాపింగ్‌మాల్స్‌లో, ప్రైవేటు ఆసుపత్రుల్లో, హెూటళ్లలో, విద్యాసంస్థల్లో రావడానికి, వెళ్లడానికి ఒకే మార్గం ఉంటోంది. స్థలం పూర్తిగా సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా భవనం చుట్టుపక్కల ఖాళీ వదలడం లేదు. గాలి, వెలుతురు ధారాళంగా వచ్చేందుకు ఏర్పాట్లు చేయడం లేదు. జిల్లాకేంద్రంలోని పాతబస్టాండ్, శివాజీచౌక్, డాక్టర్స్‌లేన్, షోరూంలేన్ తదితర ప్రాంతాల్లో ఇలాంటి భవనాలు కొన్ని కనిపిస్తుంటాయి. భవనాల సెల్లార్‌లను సాధారణంగా పార్కింగ్ కోసం వినియోగించాలి. కానీ, కొందరు వ్యాపారాలకు ఉపయోగిస్తున్నారు. ఇష్టారీతిన దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారు. కొందరు గోదాములుగా వినియోగించుకుం టున్నారు. దీనివల్ల అనుకోని ప్రమాదం జరిగితే మంటలు సులభంగా వ్యాపించి, ప్రమాద తీవ్రత పెరుగుతుంది. డబ్బులు వస్తాయన్న ఆశతో ప్రమాదాల విషయాన్ని యజమానులు పెద్దగా పట్టించుకోవడం లేదు. అనుకోని సంఘటన జరిగితే హడావుడిచేసే అధికారులు సైతం రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గుతున్నారు. చర్యలను విస్మరిస్తున్నారు.

# శిఖం భూములపై అక్రమార్కుల కన్ను?



మంచిర్యాల:మంచిర్యాల పట్టణంలో పాత చెరువు శిఖం భూములకు రక్షణ కల్పించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు విఫలమవుతున్నారు. వీటిని కబ్జా చేయడానికి అక్రమార్కులు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఇక్కడ ఎనిమిది చెరువులు ఉంటే ఇప్పటికే రాముని చెరువు, పోచమ్మ, సాయికుంట చెరువు శిఖం భూములపై కబ్జాదారులు కన్ను వేశారు. నాలుగేళ్ల కిందట అప్పుడు ఉన్న పాలనాధికారి ఆర్వీ కర్ణన్ రాముని చెరువు, పోచమ్మ చెరువు శిఖం భూముల రక్షణకు హద్దురాళ్లు నిర్మించడానికి రూ.8 లక్షల నిధులు కేటాయించారు. రాముని చెరువు శిఖం భూమిని సర్వే చేసి హద్దురాళ్లు (సిమెంట్ దిమ్మెలు) నిర్మించారు. ఆ తర్వాత హమాలీవాడలోని పోచమ్మ చెరువు శిఖం భూమిని అధికారులు సర్వే చేయడానికి వెళ్తే ఆ కాలనీవాసులు అడ్డుకుంటున్నారు. అక్కడ శిఖం భూమి విస్తీర్ణంపై స్పష్టత లేకపోవడం వివాదాస్పదంగా మారింది. నీటి పారుదల, రెవెన్యూ శాఖల వద్ద ఉన్న రికార్డుల్లో శిఖం భూమి తేడా ఉండటంతో ఆ వివాదం కొన్ని ఏళ్లుగా పెండింగ్‌లోనే ఉంది. రాముని చెరువు సుందరీకరణ పేరుతో అధికారులు రూ.3.50 కోట్ల నిధులు కేటాయించారు. రక్షణపై దృష్టి పెట్టడం లేదు.

ఇప్పటికీ అక్కడ కొంతమంది భూ అక్రమార్కులు ఓ నిర్మాణం పేరిట, మరికొందరు రహదారులు నిర్మించి కబ్జా చేయడానికి తెరలేపారు. మిగతా చెరువుల శిఖం భూముల పరిస్థితి కూడా అదే. జిల్లా నీటి పారుదల శాఖ, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు సంయుక్తంగా స్పందించి పురాతన చెరువు శిఖం భూములకు రక్షణ కంచె లేదా సరిహద్దు గోడలు నిర్మించి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు. మంచిర్యాలలోని హైటెక్‌సిటీ–జన్మభూమినగర్ కాలనీల మధ్యలో పురాతన రాముని చెరువు ఉంది. అక్కడ రెండు అభివృద్ధి చెందిన కాలనీలు నిర్మాణం కావడంతో భూముల ధర ఎక్కువగా ఉంది. రాముని చెరువు శిఖం భూమి 47.32 ఎకరాలు ఉంది. ఖరీదైన శిఖం భూమిపై భూఅక్రమార్కుల కన్ను పండింది. గతంలో ఆ భూమిలో హైటెక్‌సిటీ రెండో వెంచర్ యజమానులు రెండు బీటీ రహదారులు అక్రమంగా నిర్మించగా, వాటిని నీటి పారుదల శాఖ అధికారులు తొలగించి కందకం తవ్వారు.


# అంతర్రాష్ట్ర వారధి.. అభివృద్ధికి దారి



కౌటాల:తెలంగాణ– మహారాష్ట్రల మధ్య మరో అంతర్రాష్ట్ర వంతెన నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. కౌటాల మండలం గుండాయిపేట వద్ద వార్ధా నదిపై వంతెన నిర్మాణం కోసం వివరాలు సేకరించాల్సిందిగా సంబంధిత అధికారులకు ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఇటీవల ఉత్తర్వులు జారీ అయ్యాయి. వంతెన పూర్తయితే తెలంగాణ– మహారాష్ట్ర బంధాలు మరింత బలపడటంతో పాటు వాణిజ్యపరంగా మేలు జరగనుంది. రెండు రాష్ట్రాల సరిహద్దున ఉన్న మారుమూల పల్లెలు ప్రగతిబాట పట్టడానికి అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో వంతెన నిర్మాణంపై స్థానిక ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ, మహారాష్ట్రల మధ్య రవాణా కారిడార్‌కు గుండాయిపేట– నందివర్ధా అంతర్రాష్ట్ర వంతెన ప్రధానంగా మారనుంది. ఇరు రాష్ట్రాల ప్రజలు ఇప్పటికే వ్యాపార, వాణిజ్యం, వస్తుమార్పిడిలో ఒకరికొకరు చేదోడువాదోడుగా నిలుస్తున్నారు. కౌటాల మండలంలోని గుండాయిపేట వద్ద అంతర్రాష్ట్ర వంతెన నిర్మాణం చేపడితే మహారాష్ట్రలోని చంద్రపూర్, బల్లార్ష పట్టణాలకు వెళ్లేందుకు కౌటాల, చింతలమానెపల్లి, బెజ్జూరు మండలాల ప్రజలకు సరాసరిన 100 నుంచి 140 కిలోమీటర్ల దూరభారం తగ్గే అవకాశం ఉంది. దీంతో పాటు మహారాష్ట్రలోని గోండ్‌పిప్రి, బంగారంతలోది, అడెగావ్, ఆష్టి, విఠల్‌వాడా ప్రాంతాల ప్రజలు కాగజ్‌నగర్, సిర్పూర్(టి) రైల్వేస్టేషన్‌ల మీదుగా ప్రయాణాలు కొనసాగించే అవకాశం ఉంది. వంతెన నిర్మాణంతో మారుమూల పల్లెలు అయిన గుండాయిపేట– నందివర్ధా గ్రామాలకు మహర్దశ పట్టనుంది. దీంతో పాటు కౌటాల మండలంలోని గుండాయిపేట, తుమ్మిడిహెట్టి, వీర్దండి, మొగడ్ధగడ్ గ్రామాలు మరింత అభివృద్ధి చెందే వీలుంటుంది. ఈ వంతెన నిర్మాణం జరిగితే రాకపోకలకు ఇబ్బందులు తొలగడంతో పాటు స్థానికంగా చిరు వ్యాపారులకు జీవనోపాధి కలగనుంది. వార్ధా నదిపై వంతెన నిర్మాణం చేపడితే ఇరు రాష్ట్రాల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని సిర్పూరు ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ప్రభుత్వానికి పలుమార్లు ప్రతిపాదనలు పంపించారు. ఈ నేపథ్యంలో ఇటీవల సీఎంఓ కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. గుండాయిపేట– నందివర్ధా అంతర్రాష్ట్ర వంతెన నిర్మాణానికి ప్రదేశాన్ని పరిశీలించి నివేదిక పంపించాలని ఉన్నతాధికారులకు ఆదేశాలు వచ్చాయి.

దీంతో కాగజ్‌నగర్ ఆర్అండ్‌బీ డీఈ లక్ష్మీనారాయణతో పాటు పలువురు అధికారులు వంతెన నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించారు. సుమారు 700 మీటర్ల పొడవులో వంతెన నిర్మాణం చేపట్టే అవకాశ ఉందని దాదాపుగా రూ.70 కోట్ల వరకు వ్యయం అంచనా వేసినట్లు ప్రాథమికంగా అధికారులు నివేదికలు రూపొందించారు. అంతర్రాష్ట్ర వంతెన నిర్మాణంతో నియోజకవర్గంలో పలు గ్రామాల దశ మారుతుంది. రెండు రాష్ట్రాల ప్రజలు, రైతులకు మేలు జరుగుతుంది. ఈ వంతెన నిర్మాణం కోసం ఇప్పటివరకు మూడుసార్లు ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిశాం. సీఎం ఆదేశాలతో ఇటీవలే పరిశీలన కమిటీ సర్వే చేసింది. త్వరలో వంతెనకు సంబంధించిన పనుల ప్రక్రియ ప్రారంభం అవుతుంది.

# న్యాయం జరిగేలా కేసులు పరిష్కరించాలి



ఎదులాపురం, : ఎన్నో ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న కేసుల్లో ఇరువురికి న్యాయం జరిగేలా పరిష్కరించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంఆర్ సునీత అన్నారు. ఆదిలాబాద్‌లోని కోర్టు ప్రాంగణంలో వివిధ బ్యాంకులు, ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ రాజీపడే కేసులు పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. పోలీసులు, బ్యాంకర్లు, ఇన్సూరెన్స్ ప్రతినిధులు, న్యాయవాదుల సహకారంతోనే లోక్ అదాలత్ విజయవంతం అవుతుందన్నారు. ఫిబ్రవరి 11వ తేదీన నిర్వహించే లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి సతీశ్ కుమార్, డీఎల్ఎస్ఏ కార్యదర్శి క్షమాదేశ్‌పాండే, న్యాయమూర్తులు మంజుల, యశ్వంత్ సింగ్ చౌహాన్, పీపీలు, తదితరులు పాల్గొన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కోర్టు ప్రాంగణంలోని కార్యాలయంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రీడాపోటీలను జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంఆర్ సునీత ప్రారంభించారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు మంజుల, యశ్వంత్‌సింగ్ చౌహాన్, డీఎల్ఎస్ఏ కార్యదర్శి క్షమాదేశ్‌పాండే, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నగేశ్, ప్రధాన కార్యదర్శి చందు సింగ్, స్పోర్ట్స్ కార్యదర్శి ఉమేశ్ డోలే, తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు శిబిరాలకు విశేష స్పందన



కరీంనగర్, : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు ఉత్సాహంగా సాగుతున్నది. రెండో రోజు శుక్రవారం అంతటా విశేష స్పందన కనిపించింది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 వరకు నిర్వహించిన శిబిరాలకు పెద్ద సంఖ్యలో జనం తరలివచ్చి కంటి పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి మందులు, కంటి అద్దాలు ఉచితంగా అందించారు. పాయింట్ ఎక్కువ ఉన్న వారి వివరాలను నమోదు చేసుకున్నారు. అద్దాలను ప్రత్యేకంగా తయారు చేయించి త్వరలోనే ఇవ్వనున్నారు. కరీంనగర్‌లోని సప్తగిరి కాలనీలో శిబిరాన్ని కలెక్టర్ ఆర్వీ కర్ణన్, సీపీ సత్యనారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా కంటి పరీక్షలు చేయించుకున్నారు. చైతన్య యూత్ క్లబ్‌లో శిబిరాన్ని అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ సందర్శించారు. డీఎంహెచ్‌వోతోపాటు ప్రోగ్రాం అధికారులు పలు శిబిరాలను సందర్శించి, వైద్య బృందాల సేవలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం జిల్లాలో 48 క్యాంపులు నిర్వహించినట్లు డీఎంహెచ్‌వో జువేరియా తెలిపారు. 5530 మంది పురుషులు, 6050 మంది మహిళలు మొత్తం 12580 మందికి స్క్రీనింగ్ పరీక్షలు చేశామని, 7,350 మందికి ఎలాంటి దృష్టి లోపాలు లేవని చెప్పారు. 2454 మందికి రీడింగ్ గ్లాసెస్ అందించామని, 2038 ప్రిస్క్రైబ్డ్ కండ్ల జోళ్లను సూచించామని, వారం రోజుల్లోగా వారి వారి ఇళ్లకు పంపిస్తామన్నారు. పేదరికంలో ఉన్న రత్నమ్మ గతంలో ఒకసారి వైద్యులకు చూపించుకున్నా మళ్లీ చూపు మందగించింది. చేతిలో పైసలు లేకపోవడంతో అలాగే కాలం వెల్లదీస్తూ వస్తున్నది. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం కంటివెలుగు శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలుసుకున్న రత్నమ్మ పెద్దపల్లి ప్రభుత్వ ఐటీఐలో ప్రారంభించిన కంటి వెలుగు శిబిరానికి శుక్రవారం వచ్చింది. మంత్రి ఈశ్వర్ సైతం ముసలవ్వను పిలిచి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. కండ్లు కనబడుతున్నయా? అని అడిగారు. లేదు బిడ్డా.. ఇప్పుడు చూపించుకుంట.. అని చెప్పగా, కంటి పరీక్షలు చేయించి కంటి అద్దాలను అందజేశారు మంత్రి. 'నా లాంటి పేదోళ్ల దేవుడు కేసీఆర్ . కండ్ల పరీక్షలు చేసి అద్దాలు ఇచ్చిన్రు. అద్దాలు పెట్టుకుంటే కండ్లు మంచిగ కనబడు తున్నయ్. కేసీఆర్ సారు చల్లంగా ఉండాలె' అంటూ రత్నమ్మ భావోద్వేగానికి గురైంది. నేను కొద్దిరోజులుగా దగ్గరి చూపు సమస్యతో బాధపడుతున్న. పనులు చేసుకునేందుకు ఇబ్బంది అవుతున్నది. దవాఖానకు వెళ్లేందుకు వీలుకాలె. అది ఖర్చుతో కూడుకున్న పని కదా.. ఇక ఎక్కడ చూపించుకోలె. టౌన్‌లో పెట్టిన శిబిరానికి ఈ రోజు వచ్చిన. వైద్యులు పరీక్షించిన్రు. అప్పటికప్పుడే అద్దాలు ఇచ్చిన్రు.

### 15 రోజుల్లో ఓటర్ల జాబితా

# పరిశీలన పూర్తి చేయాలి

కలెక్టరేట్, : జిల్లాలో 15 రోజుల్లో క్షేత్రస్థాయి ఓటర్ల జాబితా పరిశీలన పూర్తి చేసి, పీఎస్ఈ ఎంట్రీలు వంద శాతం పూర్తి చేయాలని, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఆదేశించారు. హైద్రాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఆయన జాతీయ ఓటరు దినోత్సవం, ఓటర్ కార్డుతో ఆధార్ అనుసంధాన ప్రక్రియపై సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎన్నికల కమీషన్ విడుదల చేసిన గీతాన్ని జిల్లా వ్యాప్తంగా మైకుల ద్వారా ప్రచారం చేయాలన్నారు. 80 ఏళ్లు పైబడ్డ ఓటర్లను, కొత్తగా నమోదైన ఓటర్లను సన్మానించాల న్నారు. ఈ ఏడు ఓటరు దినోత్సవ థీమ్ నథింగ్ లైక్ ఓటింగ్, ఐ ఓట్ ఫర్ ష్యూర్ ప్రకారం ప్రతి ఒక్కరూ ఎన్నికల్లో విధిగా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఓటరు దినో త్సవం నిర్వహించి, ప్రతిజ్ఞ చేయించాలన్నారు. ఓటరు కార్డుతో ఆధార్ లింకేజీ ప్రక్రియ గ్రామీణ ప్రాంతాల్లోనే అధికంగా ఉందని, పట్టణ ప్రాంతాల్లో కూడా ప్రణాళికబద్ధంగా కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలన్నారు. నూతన ఓటర్లకు ఓటరు కార్డులు పోస్టల్ శాఖ ద్వారా వారి ఇళ్ళకు చేరేలా జిల్లాస్థాయిలో అవ సరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ ఆర్వీ కర్ణన్ మా ట్లాడుతూ,



కొత్త ఓటర్లకు ఫామ్ 6తో పాటు ఆధార్ లింకేజీ జరిగే లా చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, మున్సిపల్ రిసోర్స్ పర్సన్స్ ద్వారా ఓటరు కార్డుకు ఆధా ర్ లింకేజీ చేసుకునేలా చైతన్యపరుస్తున్నట్లు స్పష్టం చేశారు. ఇప్ప టివరకు జిల్లాలో 66శాతం ఆధార్ లింకేజీ పూర్తి చేసినట్లు, కరీం నగర్ అర్బన్‌లో 33శాతం మాత్రమే పూర్తి చేసినట్లు తెలిపారు. ఈనెలలో పూర్తి చేసేలా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు గరిమా అగర్వాల్, శ్యామ్ ప్రసాద్‌లాల్, జడ్పీ సీఈవో ప్రియాంక, కరీంనగర్, హుజురాబాద్ ఆర్డీవోలు ఆనంద్‌కుమార్, హరిసింగ్, డీఆర్‌డీవో పీడీ శ్రీలతారెడ్డి, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

### కర్షకుల సంక్షేమమే లక్ష్యంగా

# పని చేస్తున్న బీఆర్ఎస్ సర్కారు

నిజామాబాద్,:ఎద్దేడ్చిన ఎవుసం రైతేడ్చిన రాజ్యం బాగుపడదని ఉద్యమ సారథి, ముఖ్యమంత్రి కేసీఆర్‌కు తెలుసు. అందుకే ఆయన పాలనాపగ్గాలు చేపట్టిన తొలి దఫాలోనే కాళేశ్వరం ప్రాజెక్టును శరవేగంగా నిర్మించారు. ఎకరాకు రూ. 10వేలు పెట్టుబడి సాయం అందిస్తున్నారు. చనిపోయిన రైతు కుటుంబాలను బీమాపథకం ద్వారా ఆసరాగా నిలిచారు. బీటలువారిన బీడు భూములను సస్యశ్యామలం చేసేందుకు అనువైన వాతావరణం కల్పించారు. ఒక ప్రజాస్వామ్య దేశంలో, 70 ఏండ్ల స్వాతంత్ర్య పాలనలో ఏ ప్రభుత్వం, ఏ పాలకుడూ చేయని కార్యక్రమాలు, ఏ నాయకుడూ ప్రవేశపెట్టని పథకాలను సీఎం కేసీఆర్ అమలు చేశారు. కేవలం ఎనిమిదేండ్లలోనే రాష్ట్రాన్ని యావత్ దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దారు. అనేక సంక్షేమ పథకాలను తీసుకు వచ్చి రైతును రాజు చేస్తున్న తరుణంలో.. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కుటిల రాజకీయాలతో బద్నాం చేసేలా కుట్రలకు దిగుతున్నది. కామారెడ్డి మున్సిపాలిటీ డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్‌పై బీజేపీ ఆడిన ఆటలే ఇందుకు నిదర్శనం. అభ్యంతరాలు చెప్పకుండా కేవలం బీఆర్ఎస్ సర్కారును ఇబ్బంది పెట్టేందుకు రైతులను పావుగా వాడుకున్నది. అన్నదాతను కాపాడేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి వారి అనుమానాలను నివృత్తి చేసింది. బృహత్ పట్టణ ప్రణాళిక ముసాయిదాను పూర్తిగా రద్దు చేసింది. కామారెడ్డి మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ ముసాయిదాను పాలకవర్గం రద్దు చేసింది. విడుదల చేసిన ప్రకటన మేరకు మధ్యాహ్నం 12 గంటలకు సమావేశమైన కౌన్సిల్.. ఏకగ్రీవంగా తీర్మానానికి ఆమోదం తెలిపింది. మొత్తం 49 మంది సభ్యులు మూకుమ్మడిగా మద్దతు తెలిపారు. 2021, మార్చి 27న కౌన్సిల్ తీర్మానం



చేసిన విధంగా మాస్టర్‌ప్లాన్ ముసాయిదా లేకపోవడంపై కౌన్సిల్ తీవ్రంగా తప్పుబట్టింది. కౌన్సిల్‌లో చర్చించినదానికి, ప్రభుత్వానికి చేరిన డ్రాఫ్ట్‌కు తేడాలు ఉండడంపై ఆగ్రహం వ్యక్తంచేసింది. ఇందుకు ఢిల్లీకి చెందిన డిజైన్ డెవలప్‌మెంట్ ఫోరంతోపాటు డీటీసీపీ జాయింట్ డైరెక్టర్ రమేశ్‌బాబు కారణమని గుర్తించారు. వీరిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతూ తీర్మానంలో పొందుపర్చారు. ఇదిలా ఉండగా బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కొంత కాలంగా రైతు పేరిట చేసిన రాజకీయాలకు కౌన్సిల్ తీసుకున్న నిర్ణయంతో చెక్ పడింది. రైతుల మేలుకోసం పనిచేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం.. అన్నదాతకు కీడును తలపెట్టే పని చేయబోదని కామారెడ్డి మున్సిపాలిటీ తీసుకున్న నిర్ణయంతో స్పష్టమైంది. పంట పొలాలకు ఊపిరి పోస్తున్న కేసీఆర్ పాలనలో పచ్చని భూములను చెడగొట్టే పని జరగబోదనే సంకేతాలు వెలువడ్డాయి. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలకు దేశ, విదేశాల నుంచి ప్రశంసలు వస్తున్నాయి.

# 'పరిశుభ్రత' టెండర్లు అస్తవ్యస్తం




ఖమ్మం : అధికారుల మధ్య సమన్వయ లోపం కారణంగా సర్కారు ఆస్పత్రుల్లో పరిశుభ్రత పనుల టెండర్ల ప్రక్రియ అస్తవ్యస్తంగా మారింది. పనులు చేజిక్కించుకున్న గుత్తేదారులు సరైన ధ్రువీకరణ పత్రాలు ఇవ్వకపోవడం.. సమన్వయం చేయాల్సిన అధికారులు మౌనంగా ఉంటుండటంతో ఆ వ్యవస్థ తలనొప్పిగా తయారైంది. నెలల తరబడి కార్మికులకు జీతం ఇవ్వకపోవడంతో వారు ఆందోళనలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఖమ్మం జిల్లా ప్రధాన ఆస్పత్రితో పాటు సత్తుపల్లి, పెనుబల్లి, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి కమ్యునిటీ హెల్త్ సెంటర్లు వైద్యవిధాన పరిషత కింద కొనసాగుతున్నాయి. వీటితో పాటు ఇటవల మధిర, కల్లూరు సీహెచసీలు కూడా దీని పరిధిలోకి వచ్చాయి. ఈ ఆస్పత్రుల్లో రోగులకు సహాయకులుగా, పరిశుభ్రత కార్మికులుగా, సెక్యూరిటీ గార్డులుగా మూడు విభాగాలుగా కేటాయిస్తూ ఒక్కొక్కరికి రూ. 15,600 చొప్పున వేతనాలు ఇచ్చేందుకు ప్రతీ మూడేళ్లకోసారి ప్రైవేటు ఏజెన్సీలకు బాధ్యతను అప్పగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది ఆగస్టు నుంచి జిల్లా ఆస్పత్రితో పాటు మధిర, కల్లూరు మినహాయించి మిగిలిన నాలుగు ఆస్పత్రుల్లో పరిశుభ్రత పనులకు టెండర్లు నిర్వహించారు. జిల్లా ఆస్పత్రిలో 575 పడకలకు గాను 259 మంది సిబ్బంది పనిచేసేలా చైతన్యజ్యోతి వెల్ఫేర్ ఏజెన్సీకి అప్పగించారు. తిరుమలాయపాలెంలో 30పడకల ఆసుపత్రికి 14మంది, నేలకొండపల్లిలోని 30 పడకల ఆస్పత్రిలో 14మంది కార్మికులకు గాను ఆదిత్య ఎంటర్‌ప్రైజెస్‌కు బాధ్యతలిచ్చారు. 50పడకల సత్తుపల్లి ఆసుపత్రికి 23మందితో కింగ్‌సన ఏజెన్సీకి అప్పగించగా.. పెనుబల్లిలోని 50పడకల ఆస్పత్రికి 23 మంది కార్మికులను అప్పగించే బాధ్యతను ఇంకా ఖరారు చేయలేదు. అయితే ఇప్పటి వరకు పాత ఏజెన్సీలో కొనసాగిన కార్మికులను మాత్రమే కొనసాగిస్తున్నారు. ఖమ్మం, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి, సత్తుపల్లిలో టెండర్లు ఖరారు చేశారు. వాటిని దక్కించుకున్న ఏజెన్సీలు ఇప్పటి వరకు కార్మికుల వివరాలు, వారి బ్యాంకు ఖాతాల నెంబర్లు, డ్యూటీ రోస్టర్లను ఇంత వరకు అందజేయలేదని సమాచారం. ఈనేపథ్యంలో కార్మికులతో పనిచేయించుకుంటున్న సదరు ఏజెన్సీలు ఎలాంటి గ్యారెంటీ లేకుండా కార్మికులతో చాకిరీ చేయించుకుంటున్నారు. నెలలతరబడి వేతనాలు ఇవ్వకుండా తిప్పించుకుంటున్నారు. ఇప్పటికే పెనుబల్లి ఆస్పత్రిలో రెండు నెలలుగా వేతనాలు ఇవ్వక పోవడంతో కార్మికులు ఆందోళన చేస్తున్నారు. ఖమ్మం జిల్లా ఆస్పత్రిలో పరిశుభ్రత పనుల టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టరు ఆస్పత్రిలోనే కొంతమందితో లాబీయింగ్ చేయిస్తూ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాడన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటి వరకు కార్మికుల వివరాలు లెక్కచెప్పకపోవడం, చెల్లించిన వాటికి యూసీలు ఇవ్వక పోవడంతో వారికి వేతనాలు అందించేందుకు ఫైనాన్స సెక్షన అధికారులు ముందుకు రావడం లేదు. దీంతో వారికి చెల్లింపులు జాప్యమవుతున్నాయన్న విమర్శలున్నాయి. ఆసుపత్రిలో టెండర్ దక్కించుకున్న గుత్తేదారు కనీసం కార్యాలయాన్ని కూడా ఏర్పాటు చేయలేదు.

# ఆందోళనలతో ఆగిన ప్రణాళిక!



జగిత్యాల : బల్దియా నూతన బృహత్తర ప్రణాళిక డ్రాఫ్టు రూపొందించాలని తీర్మానించింది. ఈ మేరకు దిల్లీ సంస్థ ఆధ్వర్యం లో బల్దియా డ్రాఫ్టు రూపకల్పన చేపట్టింది. ప్రభుత్వ ఆమోదంతో జనవరి 1 నుంచి ముసాయిదాను బహిరంగ ప్రదర్శన చేపట్టింది. 60 రోజుల్లోపు ముసాయిదాలోని అభ్యంతరాలను తెలపాలని కోరుతూ గడువు విధించింది. అయితే ముసాయిదా డ్రాఫ్టులో 160 హెక్టార్లను పరిశ్రమ జోన్‌లో మరికొన్ని భూముల్ని పబ్లిక్, సెమిపబ్లిక్ జోన్లుగా చేర్చారు. ఇందులో పురపాలక విలీన గ్రామాలకు చెందిన పలువురు రైతుల భూములు ఉండటంతో వారంతా ఆందోళనకు తెరతీశారు. జనవరి 10 నుంచి 6 గ్రామాల రైతులు విడతలవారీగా రోడ్డెక్కి ముసాయిదా రద్దు చేయాలని నిరసన చేపట్టారు. రైతులు, ఆయా గ్రామాల ప్రజలు ప్రతిరోజు పట్టణంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. బల్దియా తీరును నిరసిస్తూ ముసాయిదా ఫ్లెక్సీలకు నిప్పుపెట్టారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి రైతులకు మద్దతుగా ఆందోళనల్లో పాల్గొన్నారు. మరోవైపు భాజపా నాయకులు సైతం రైతులతో కలిసి నిరసన కార్యక్రమాలు చేపట్టారు. తమ విలువైన భూములను పరిశ్రమ జోన్‌లో చేర్చితే ఊరుకునేదిలేదని పండగను సైతం పక్కనబెట్టి రైతులు ఆందోళనల్ని ఉద్ధృతం చేశారు. బల్దియా, కలెక్టరేట్ ఎదుట నిత్యం ఆందోళనలు చేపట్టారు. ఒకదశలో కలెక్టరేట్, బల్దియా ముట్టిడికి పిలుపునివ్వగా పోలీసులు ముందస్తుగా భారీ బందోబస్తు కల్పించారు. జనవరి 19న ఏకంగా 6 గ్రామాల రైతులు జిల్లాకేంద్రంలో రహదారుల దిగ్బంధానికి పిలుపునిచ్చారు. కరీంనగర్, నిజామాబాద్, ధర్మపురి, ధర్మారం రహదారుల్లో వంటావార్పు నిర్వహించి నిరసన తెలిపారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ ప్రతిపక్షాలు రైతులను రెచ్చగొడుతున్నాయని ఇది ముసాయిదా మాత్రమేనని అభ్యంతరాలు తెలపొచ్చని ప్రకటన విడుదల చేశారు. కానీ పరిశ్రమల జోన్ నుంచి తమ భూముల్ని తొలగించే వరకూ ఉద్యమం ఆపమని రైతులు, రైతు సంఘ నాయకులు స్పష్టం చేశారు. రాజకీయ పార్టీల మధ్య మాస్టర్‌ప్లాన్ మంటలు రేపాయి. పరస్పర ఆరోపణలతో పది రోజులుగా ఈ అంశం వివాదాస్పదమైంది. జగిత్యాలలో బృహత్తర ప్రణాళిక డ్రాఫ్టు రద్దుపై ఆందోళనలు తీవ్రతరం సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ స్పందించారు. ప్రభుత్వపరంగా మాస్టర్‌ప్లాన్‌లో పరిశ్రమలజోన్‌కు సంబంధించి భూముల తొలగింపు అంశం రద్దుకు తనవంతు ప్రయత్నం చేస్తానని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌తో కలిసి ప్రకటన విడుదల చేశారు. శివారు గ్రామాలను మినహాయించి నూతన డ్రాఫ్టు రూపొందిస్తామని రైతులకు ఏ మాత్రం నష్టం జరగకుండా చూస్తానని చెప్పారు.

# ముథోల్‌ను మున్సిపల్‌గా ఏర్పాటు చేయాలి



ముథోల్, : ముథోల్‌ను మున్సిపల్‌గా ఏర్పాటు చేసేలా చూడాలని పురపాలక పట్టణ అభివృద్ధి సమాచార, పౌర సంబంధాల శాఖ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్‌కు ముథోల్ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే విజ్ఞప్తికి స్పందించిన చీఫ్ సెక్రటరీ.. తక్షణమే ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ముషారఫ్ అలీ ఫారూఖీని ఆదేశించారు. దీనికి సంబంధించి చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ముథోల్‌లోని స్థానిక పశుపతినాథ్ శివాలయం ఆవరణలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని కలెక్టర్, ఎమ్మెల్యే, అసిస్టెంట్ కలెక్టర్ హేమంత్ బోర్కడేతో కలిసి పరిశీలించారు. విచారణ కేంద్రం, కంటి పరీక్షల విధానాన్ని తనిఖీ చేశారు. కంటి జబ్బులతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికీ మందులు, కంటి అద్దాలు అందజేయాలని సూచించారు. అంతకుముందు డిప్యూటీ కలెక్టర్ రాంబాబు కంటి వెలుగు కేంద్రాన్ని సందర్శించి అధికారులకు సూచనలు, సలహాలు అందజేశారు. ముథోల్‌కు వచ్చిన చీఫ్ సెక్రటరీని ఎమ్మెల్యేశాలువాతో ఘనంగా సత్కరించారు. బాసర సరస్వతీ అమ్మవారిని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ చీఫ్ సెక్రటరీ అరవింద్‌కుమార్ దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనను కలెక్టర్ ముషారఫ్ అలీ ఫారూఖీ, అడిషనల్ కలెక్టర్ రాంబాబు, జాయింట్ కలెక్టర్ హేమంత్ బోర్కడే, ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈయన వెంట ఆలయ అధికారులు, రెవెన్యూ శాఖ అధికారులు, పోలీసు సిబ్బంది ఉన్నారు. బాసర ఆర్జీయూకేటీని మున్సిపల్ అడ్మినిస్ట్రేటీవ్ అర్బన్ డెవలప్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్ సందర్శించారు. ఆర్జీయూకేటీలో 75 ఎకరాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ట్రిపుల్‌ఐటీ ఇన్‌చార్జి వీసీ వెంకటరమణను వివరాలు అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. డిసెంబర్ 10న ఆర్జీయూకేటీని మంత్రులు కేటీఆర్, ఐకేరెడ్డి, సబితా ఇంద్రారెడ్డి సందర్శించగా.. వారి సూచనల మేరకు నిర్మల్ కలెక్టర్ ముషారఫ్‌అలీ ఫారూఖీతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా అభివృద్ధిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ట్రిపుల్‌ఐటీ అధికారులకు పలు సూచనలు చేశారు. ఎకో పార్క్‌కు సంబంధించిన పనుల గురించి ఆరా తీశారు. తదనంతరం ప్రాజెక్టు పనులను స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి సూచనలు చేశారు. నిరుపేదలకు అండగా సీఎం సహాయనిధి భరోసా కల్పిస్తున్నదని ఎమ్మెల్యే విఠల్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు బీఆర్ఎస్ సర్కార్ బాధితులకు అండగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అఫ్రోజ్ ఖాన్, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు సురేశ్ రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు మగ్దుమ్, నాయకులు శ్రీనివాస్ గౌడ్, సంజీవ్, ఆరిఫ్, ఆయా గ్రామాల సర్పంచులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ బొమ్మలకు అంతర్జాతీయఖ్యాతి

నిర్మల్ కల్చరల్, జనవరి 20 : జిల్లాలో తయారయ్యే బొమ్మలకు అంత ర్జాతీయఖ్యాతి చెందాయని జిల్లా పరిశ్రమలశాఖ జనరల్ మేనేజర్ జివి నరసింహారెడ్డి అన్నారు. నిర్మల్‌లో హస్తకళల ఎగుమతి ప్రోత్సాహక సంస్థ మూడు నెలలు నిర్వహించే శిక్షణను ఆయన ప్రారంభించారు. అంతర్జాతీయ లేస్‌ట్రేడ్ సెంటర్ గురుశిష్యప్రశిక్షణ్ నిర్మల్‌లో ఈ వర్క్‌షాప్ నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నిర్మల్‌లో బొమ్మలను ఎగు మతి చేసేందుకు కృషి చేయాలని సూచించారు. హస్తకళల ఎగుమతుల ప్రో త్సాహక సంస్థ దక్షిణాది రాష్ట్రాల సంచాలకులు కలువకొలను నాగతులసి రావు దృశ్యమాధ్యమం ద్వారా మాట్లాడుతూ ఈ శిక్షణలో మాస్టర్ క్రాఫ్ట్ శిక్ష కుడు నేర్పిన మెళుకువలు పాటిస్తూ కొయ్యబొమ్మలను నైపుణ్యం ప్రదర్శించి తయారు చేయాలన్నారు. అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో తీర్చిది ద్దాల న్నారు. హస్తకళపై ఆధారపడ్డ వేలాది మందికి పనికల్పించేందుకు సంస్థ కృషి చేస్తోందన్నారు. శిక్షకులకు టూల్‌కిట్లు పంపిణీ చేశారు. ఈ శిక్షణలో మహిళలు, పురుషులు ఆసక్తిగా పాల్గొన్నారు. జౌళిమంత్రిత్వశాఖ డీసీహెచ్ మనీష్, ఎగ్జిక్యూటివ్ దివాకర్, ఏసురాయుడు, నిర్మల్ అసోసియేట్ మేనేజర్ బీఆర్ వంకర్, రాజశేఖర్, శ్రీనివాస

# గ్రామాలు, పట్టణాల్లో పండుగ వాతావరణం

## కళ్లద్దాలు అవసరమైన వారికి వెంటనే అందజేత

ఖమ్మం : ఉమ్మడి జిల్లావ్యాప్తంగా కంటి వెలుగు శిబిరాలు కొనసాగాయి. ఉదయం 9 గంటలకే వైద్యబృందాలు వారికి కేటాయించిన శిబిరాలకు చేరుకున్నాయి. అప్పటికే ప్రజలు భారీగా శిబిరాలకు చేరుకున్నారు. అధికారులు ప్రజల కోసం శిబిరాల్లో తాగునీటి వసతి కల్పించారు. వృద్ధులు కూర్చోవడానికి కుర్చీలు సమకూర్చారు. శిబిరానికి వచ్చిన వారి ఆధార్ నంబర్లు సేకరించి వైద్య బృందం అక్కడికక్కడే రిజిస్ట్రేషన్స్ చేశారు. వెంటనే కంటి పరీక్షలు చేశారు. కళ్లద్దాలు అవసరమైన వారికి వెంటనే పంపిణీ చేశారు. కంటి సమస్య తీవ్రంగా ఉన్న వారికి ప్రత్యేకంగా కళ్లద్దాలు సిద్ధం చేయించి పదిరోజుల్లో అందించనున్నారు. ఒక్కో శిబిరం ఒక్కో చోట పది రోజుల పాటు కొనసాగనున్నది. దూర ప్రదేశాల్లో శిబిరాలు నిర్వహించే వైద్యనిపుణులు, వైద్యసిబ్బందికి ప్రభుత్వ ప్రత్యేకంగా వాహనాలు ఏర్పాటు చేసింది. శిబిరాలకు ప్రజల నుంచి అనూహ్యస్పందన లభిస్తున్నది. వైద్య బృందాలకు హెచ్ఈలు, మండల వైద్యాధికారులు, పంచాయతీ సెక్రటరీలు సహకరిస్తున్నారు. తిరుమలయపాలెం మండలం కేశ్వాపురంలో ఎంపీపీ బెల్లం శ్రీను ప్రారంభించారు. వైరాలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని మాజీ శాసనసభ సభ్యురాలు బానోత్ చంద్రావతి సందర్శించారు. కొణిజర్ల మండలం వందనంలో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ స్నేహలత మొగిలి సందర్శించారు. ఖమ్మం రూరల్ మండలం ఎంవీ పాలెం కేంద్రాన్ని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారిణి బి.మాలతి సందర్శించారు. భద్రాద్రి జిల్లావ్యాప్తంగా 48 బృందాలు గ్రామాలు, పట్టణాల్లో కంటి వెలుగు శిబిరాలు నిర్వహిస్తున్నాయి. రెండో రోజు పట్టణాల్లో 12 కేంద్రాలు, గ్రామాల్లో 36 చోట్ల క్యాంపులు కొనసాగించాయి. మొత్తం 6639 మందికి కంటి పరీక్షలకు నిర్వహించారు.



2,380 మందికి కళ్లద్దాలు అవసరమని గుర్తించారు. కంటి సమస్య తీవ్రంగా ఉన్న వారిని 1059 మందిని గుర్తించారు. వారికి ప్రత్యేకంగా కళ్లజోళ్లు సిద్ధం చేయించి త్వరలో అందజేయనున్నారు. భద్రాద్రి కలెక్టర్ అనుదీప్, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ శిరీష పర్యవేక్షించారు. ఇప్పటివరకు జిల్లావ్యాప్తంగా 12,842 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. 4,784 మందికి కళ్లజోళ్లు అందించారు.

# టెలికాం సేవలపై అదానీ గ్రూప్ ప్రకటన!




ముంబయి: గతేడాది జరిగిన 5జీ స్పెక్ట్రం వేలంలో రిలయన్స్ జియో, వోడాఫోన్ ఐడియా, ఎయిర్‌టెల్ సంస్థలతోపాటు అదానీ గ్రూప్ సైతం పాల్గొంది. అదానీ డేటా నెట్‌వర్క్స్ పేరు తో వేలంలో పాల్గొని స్పెక్ట్రమ్‌లను సైతం కొనుగోలు చేసింది. దీంతో త్వరలో అదానీ గ్రూప్ టెలికాం రంగంలోకి రాబోతుందనే మార్కెట్ వర్గాలు భావించాయి. కానీ, తమకు అలాంటి ఆలోచన లేదని, భవిష్యత్తులో కూడా టెలికాం రంగంలోకి అడుపెట్టాలని భావించడంలేదని అదానీ గ్రూప్ తెలిపింది. ఈ మేరకు గురువారం ముంబయిలో జరిగిన మీడియా సమావేశంలో అదానీ గ్రూప్ సీఎఫ్ఓ జుగేషిందర్ సింగ్ ప్రకటించారు. గతేడాది జరిగిన 5జీ స్పెక్ట్రం వేలంలో అదానీ డేటా నెట్‌వర్క్స్ 26 గిగాహెర్ట్జ్ మిల్లీమీటర్ వేవ్ బ్యాండ్‌లో 400 మెగాహెర్ట్జ్ స్పెక్ట్రమ్‌ను 20 ఏళ్ల పాటు వినియోగించుకునేలా ? 212 కోట్లకు సొంతం చేసుకుంది. అప్పట్లో వాటిని తమ కంపెనీ అవసరాల కోసం మాత్రమే ఉపయోగిస్తామని చెప్పింది. తాజా ప్రకటనతో మరోసారి అదానీ గ్రూప్‌కు టెలికాం వ్యాపారంలోకి ప్రవేశించే ఉద్దేశం లేదని స్పష్టం చేసింది. ప్రస్తుతం దేశీయంగా రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్, వోడాఫోన్ ఐడియా, బీఎస్ఎన్ఎల్ మొబైల్ సేవలను అందిస్తున్నాయి. వీటిలో తక్కువ ధరకే సేవలను అందిస్తూ రిలయన్స్ జియో అగ్రస్థానంలో ఉంది. ఈ నేపథ్యంలో అదానీ గ్రూప్ టెలికాం రంగానికి దూరంగా ఉండాలని భావిస్తోంది. గత కొద్ది నెలలుగా అదానీ గ్రూపు వ్యాపార విస్తరణలో దూకుడు ప్రదర్శిస్తోంది. అందులో భాగంగా కాపర్ రిఫైనింగ్, పెట్రోరసాయనాలు, అల్యూమినియం ఉత్పత్తి వంటి వాటిపై దృష్టి సారిస్తోంది. ఈ వ్యాపారాల విస్తరణ కోసం అదానీ గ్రూప్ ఎక్కువగా రుణాలను ఉపయోగిస్తుండటంతో కంపెనీపై తీవ్ర రుణ భారం పడుతోందని ఫిచ్ గ్రూప్‌నకు చెందిన క్రెడిట్‌సైట్స్ ఇటీవల రూపొందించిన నివేదికలో పేర్కొంది. ఈ నేపథ్యంలో అదానీ గ్రూప్ ఫాలో ఆన్ పబ్లిక్ ఆఫర్ ద్వారా 2.5 మిలియన్ డాలర్ల సమీకరించి, రుణాల చెల్లింపుకు ఉపయోగిస్తామని జుగేషిందర్ సింగ్ తెలిపారు. ప్రస్తుతం అదానీ గ్రూప్ నౌకాశ్రయాలు, విమానాశ్రయాలు, రోడ్లు, విద్యుదుత్పత్తి, స్వచ్ఛ ఇంధనం, విద్యుత్తు సరఫరా, ఎఫ్ఎంసీజీ, స్థిరాస్తి, ఆర్థిక సేవలు రంగంలో వ్యాపారాలు నిర్వహిస్తోంది. తాజాగా ఏఎమ్‌జీ మీడియా నెట్‌వర్క్స్ లిమిటెడ్ విస్తరణలో భాగంగా ఎన్‌డీటీవీలో మెజార్టీ వాటాను సొంతం చేసుకోవడం ద్వారా మీడియా రంగంలోకి ప్రవేశించింది. ఫోర్బ్స్ తాజా గణాంకాల ప్రకారం అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ ప్రపంచంలోని ధనవంతుల జాబితాలో మూడో స్థానంలో కొనసాగుతున్నారు.


# పౌష్టికాహారం పంపిణీలో పారదర్శకత.. సేవల్లో నాణ్యత



అశ్వారావుపేట, : అంగన్‌వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేసి గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పాదర్శకంగా సేవలు అందించేందుకు రాష్ట్ర సర్కార్ ఎన్‌హెచ్‌టీఎస్ (న్యూట్రిషన్ అండ్ హెల్త్ ట్రాకింగ్ సిస్టం) యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. అంగన్‌వాడీ టీచర్లు మాన్యువల్ పద్ధతికి స్వస్తి పలికి సేవలను ఎప్పటికప్పుడు ఈ ఆన్‌లైన్ చేయాల్సి ఉంది. యాప్ నిర్వహణపై ఇప్పటికే ఐసీడీఎస్ అధికారులు టీచర్లకు శిక్షణ సైతం పూర్తి చేశారు. జిల్లా వ్యాప్తంగా 11 ప్రాజెక్టుల పరిధిలోని 2,060 అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రస్తుతం ఈ విధానం అమలవుతున్నది. ఉమ్మడి పాలనలో అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణలో అవకతవకలు చోటు చేసుకోవడం, లబ్ధిదారులకు సక్రమంగా సేవలు, పోషకాహారం అందకపోవడాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. అంతేకాకుండా కేంద్రాల నిర్వహణ, పోషకాహారం పంపిణీపై ఐసీడీఎస్ అధికారులు నెలవారీ సమావేశాలు నిర్వహిస్తుండడంతో లబ్ధిదారులకు మెరుగైన సేవలు అందుతున్నాయి. ప్రస్తుతం జిల్లావ్యాప్తంగా 1,900 వరకు అంగన్‌వాడీ టీచర్లు కేంద్రాలు నిర్వహిస్తున్నారు. పలు కారణాలతో సుమారు 160 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటి బాధ్యతలనూ సమీప కేంద్రాల టీచర్లు చూసుకుంటున్నారు. సేవలపై సూపర్‌వైజర్లు, సీడీపీవోలు ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. యాప్ డిజిటల్ మాధ్యమంలో ఉంటుంది కాబట్టి అంగన్‌వాడీ టీచర్లు నెల వారీ నివేదికలను సులభంగా సిద్ధం చేసుకోవచ్చు. అన్ని రిజిస్టర్ల నిర్వహణ యాప్‌లోనే ఉంటుంది కాబట్టి ఉన్నతాధికారులు కేంద్రాలపై సమాచారం అడిగినప్పుడు తక్షణమే తెలుసుకోవచ్చు. స్టాక్ నిర్వహణ, కచ్చితమైన పోషకాహార ఇండెంట్ రూపొందించవచ్చు. అంగన్‌వాడీ టీచర్లు గతంలో మాన్యువల్ పద్ధతిలో రికార్డులు నిర్వహించేవారు. ప్రభుత్వం తీసుకొచ్చిన యాప్‌ను టీచర్లు తమ మొబైల్స్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాల్సి ఉంటుంది. యాప్‌లో మొత్తం 14 రకాల ఆప్షన్లు ఉంటాయి. సెంటర్లకు వచ్చే గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, ప్రీ స్కూల్ పిల్లల హాజరును ఏరోజుకారోజు నమోదు చేయాల్సి ఉంటుంది. గర్భిణులకు అందించే ప్రతి సేవ రికార్డ్ చేయాలి. ప్రభుత్వ సూచనల మేరకు చిన్నారుల బరువు, ఎత్తును నిర్ణీత సమయాల్లో కొలిచి యాప్‌లో నమోదు చేయాలి. గర్భిణులకు రక్త పరీక్షల నిర్వహణ, రక్త హీనత బాధితుల వివరాలు రికార్డ్ చేయాల్సి ఉంటుంది. ఒక నెలలో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందించే సేవలు, మిగిలిన సరుకులు, మౌలిక వసతులు, భోజన వసతి, పిల్లలకు ఇచ్చే రేషన్, ఖర్చులు, సామగ్రి, టీకాల షెడ్యూల్ వంటి వివరాలు నమోదు చేయాల్సి ఉంటుంది. కేంద్రానికి అవసరమైన సామగ్రిని టీచర్లు ఆన్‌లైన్‌లో ఐప్లై చేసుకునే వెసులుబాటు ఉంది. సర్వే, సారాంశం, శాశ్వత వినియోగ వస్తువులు, ఆరోగ్యలక్ష్మి వంటి సేవలూ యాప్ పరిధిలోకి తీసుకొస్తే పూర్తిస్థాయి సేవలు ఇక యాప్ పరిధిలోనే ఉంటాయి.

## ఉక్రెయిన్‌లో ఓడిపోతే

# అణుయుద్ధమే : రష్యా వార్నింగ్




మాస్కో: సైనిక చర్య పేరుతో ఉక్రెయిన్‌పై రష్యా చేపట్టిన దండయాత్ర మొదలై ఏడాది కావొస్తోంది. అయినప్పటికీ ఇరు దేశాల సైన్యాలు పోరు కొనసాగిస్తూనే ఉన్నాయి. ఈ క్రమంలో ఉక్రెయిన్‌కు పాశ్చాత్య దేశాలు సైనిక సహాయం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఒకవేళ యుద్ధంలో ఓడిపోవాల్సి వస్తే అది అణుయుద్ధానికి దారితీస్తుందని రష్యా పేర్కొంది. ఉక్రెయిన్‌కు సైనిక సాయంపై నాటో(నార్త్ అట్లాంటిక్ దేశాల నేతలు సమావేశమవుతోన్న వేళ రష్యా మాజీ అధ్యక్షుడు దిమిత్రి మెద్వెదేవ్ ఈ మేరకు హెచ్చరించారు. 'అణుశక్తి కలిగిన ఓ దేశం యుద్ధంలో ఓడిపోవాల్సి వస్తే.. అది అణు యుద్ధానికి దారి తీస్తుంది. అణ్వస్త్ర సామర్థ్యం కలిగిన దేశాలు ఇటువంటి ఘర్షణల్లో ఎన్నడూ ఓటమి చెందలేదు' అని రష్యా మాజీ అధ్యక్షుడు దిమిత్రి మెద్వెదేవ్ పేర్కొన్నారు. రష్యాను ఓడించాలని చూస్తోన్న నాటో దేశాలకు.. వారి విధానాలతో ఎదురయ్యే పర్యవసానాలపైనా ఆలోచించుకోవాలని హెచ్చరించారు. రష్యాను ఓడించేందుకు ఉక్రెయిన్‌కు అవసరమైన వ్యూహాలు, మద్దతు కోసం నాటో దేశాలు సిద్ధమవుతోన్న సమయంలో మెద్వెదేవ్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. జర్మనీలోని రామ్‌స్టెయిన్ ఎయిర్‌బేస్‌లో నాటోతోపాటు ఇతర రక్షణశాఖ అధికారులు జనవరి 20న సమావేశం కానున్నారు. 2008 నుంచి 2012 వరకు రష్యా అధ్యక్షుడిగా కొనసాగిన మెద్వెదేవ్.. ప్రస్తుతం రష్యా భద్రతా మండలి డిప్యూటీ ఛైర్మన్‌గా ఉన్నారు. మరోవైపు ప్రపంచంలోనే ఉన్న అణ్వాయుధాల్లో 90 శాతం కేవలం అమెరికా, రష్యా వద్దే ఉన్నాయి. ఫెడరేషన్ ఆఫ్ అమెరికన్ సైంటిస్ట్స్ ప్రకారం, రష్యా దగ్గర 5977 అణ్వాయుధాలు ఉండగా.. అమెరికా వద్ద 5428, చైనా-350, ఫ్రాన్స్-290, యూకే-225 ఆయుధాలు కలిగి ఉన్నాయ. అయితే, ఉక్రెయిన్‌పై జరుగుతోన్న యుద్ధంలో తమదే విజయమని.. అందులో ఎటువంటి సందేహం లేదని రష్యా అధ్యక్షుడు పుతిన్ పలు సార్లు ఉద్ఘాటించారు. తమ చివరి లక్ష్యం వరకూ ఉక్రెయిన్‌లో సైనిక చర్య కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# నీళ్లను ఎత్తిపోసేదెప్పుడు?



కల్లూరు, : చెంతనే నీరుంది. పారే భూమి ఎత్తున ఉంది. ఆ భూముల్లో పంటలు పండాలంటే నీరు అవసరం. ఆ నీరును ఎత్తులో ఉన్న భూములకు మళ్లించా లంటే పైపులైన్లు, చెక్ డ్యాం గట్రా అవసరం. రైతులు ఆ భారాన్ని భరించలేరు. ఈ దశలో సర్కారు ముందుకు వచ్చింది. దీంతో రైతుల మోముల్లో ఆనందం వెల్లి విరిసింది. కానీ తీరా పనులు చేపట్టాక కథ మళ్లీ మొదటికి వచ్చింది. కొర్లగూడెంలో నాలుగేళ్ల క్రితం ప్రభుత్వం తరుపున రూ. 4.41 కోట్ల అంచనాతో చేపట్టిన సాగునీటి పథకాల నిర్మాణం పనులు పలు రకాల కారణాలతో ముందుకు సాగడం లేదు. 2018న ఫిబ్రవరి నెల 11న కొర్లగూడెంలో ఎంతో ఆర్భాటంగా అప్పటి నీటిపారుదలశాఖ మంత్రి హరీష్‌రావు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. గ్రామంలో శివారున ఉన్న వాగుపై నుంచి చెక్‌డ్యాం, ఎత్తిపోతల ప?థకాలను ఒకే ప్రదేశంలో నిర్మించి, సూమారు 810 ఎకరాలలకు సాగునీరు అందించాలని అప్పట్లో నిర్ణయించారు.ఈ వాగుపై నుంచి కొర్లగూడెం నుంచి టేకులపల్లి వరకు ప్రధాన రహదారిపై రాకపోకలు సాగేలా చప్టాను కూడా నిర్మించాలని అధికారులు అంచనాలు రూపొందించారు. కాగా ఈ పనులను దక్కించుకున్న కాంట్రాక్టర్ కరోనా కారణాల వల్ల నిలిపే శారు. దీనికి తోడు కాంట్రాక్టర్‌కు, ఐడీసీతో కుదుర్చుకున్న ఒప్పంద కాలపరిమితి కూడా పూర్తయింది. ఇక అప్పట్లో ఐడీసీ తరుపున పనులు చేపట్టగా కాల క్రమంలో నీటిపారుదల శాఖలన్నిటినీ రాష్ట్ర ప్రభుత్వం ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చింది. దీంతో సాగునీటి పథకాల పనులు జలవనరులశాఖ పర్యవేక్షణలో జరగాల్సి ఉంది. ఇలాంటి పరిస్థితులలో ఈ పథకాల నిర్మాణం పనులకు సం బంధించి ఇప్పటికే కాంట్రాక్టర్ కాలపరిమితి కూడా ఐదుసార్లు పొడగించినట్టు సమాచారం. కొర్లగూడెంలో ఎత్తిపోతల పథకానికి సంబంధించి 60 హెచ్‌పీ సామర్థ్యం గల విద్యుత్ మోటార్ల ద్వారా మెరక భూములకు సాగునీటిని తోడేందుకు గాను త్రీఫేజ్ విద్యుత్ లైన్ అవసరం ఉంది. తొలి దశలో రూ. 18 లక్షలు వ్యయంగా నిధులు కేటాయించగా కాలక్రమంలో వాటి పనుల జాప్యంతో పెరిగిన ధర ప్రకారం ఆ నిధులు సరిపోయే పరిస్థితి లేదు. ఈ కారణంగా ఆయా సాగునీటి ప?థకాల నిర్మాణంలో తీవ్రమైన జాప్యం జరిగిందని తెలుస్తోంది. ఎత్తిపోతల పథకానికి విద్యుత్ లైన్ సౌకర్యార్థం తాజాగా జలవనరులశాఖ అధికారులు రెండవ విడతగా రూ26 లక్షలు నిధులు అవసరముందని అంచనా వేసి ఉన్నత అధికారులకు పంపారు. ఉన్నతాధికారుల ఆమోదం రావటంలో జాప్యం కారణంగా పనులు ఇంకా ఆలస్యమవుతున్నాయి. ఈ ప?థకాలకు సంబంధించి ఇప్పటి వరకూ చేపట్టిన పనులకు ప్రభుత్వం తరుపున బిల్లులు అందక పోవడం గమనార్హం.

# రూ.1337 కోట్ల జరిమానా.. గూగుల్‌కు సుప్రీంలో ఎదురుదెబ్బ!




దిల్లీ:అంతర్జాతీయ సాంకేతిక దిగ్గజం గూగుల్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. జాతీయ కంపెనీ లా అప్పిలేట్ ట్రైబ్యునల్ తీర్పును వ్యతిరేకిస్తూ గూగుల్ దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యున్నత ధర్మాసనం కొట్టివేసింది. ఆండ్రాయిడ్ ఉత్పత్తులకు సంబంధించి తన ఆధిపత్యాన్ని గూగుల్ దుర్వినియోగం చేస్తోందని, అనైతికంగా, పోటీ చట్టాలకు విరుద్ధంగా వ్యవహరిస్తోందంటూ కాంపిటిషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) గతంలో రూ. 1,337 కోట్ల జరిమానా విధించింది. దీనిపై గూగుల్ ఎన్‌సీఎల్‌ఏటీని ఆశ్రయించింది. అక్కడ వ్యతిరేకంగా తీర్పు వచ్చింది. జరిమానాలో 10శాతం మొత్తాన్ని నాలుగు వారాల్లోగా జమ చేయాలని ఆదేశించింది. ఎన్‌సీఎల్‌ఏటీ తీర్పుపై స్టే విధించాలని కోరుతూ.. గూగుల్ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై తాజాగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ పీఎస్ నరసింహా, జస్టిస్ జేబీ పార్దీవాలా త్రిసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. కేసును తిరిగి ఎన్‌సీఎల్‌ఏటీకి అప్పగించింది. మార్చి 31లోగా కేసును పూర్తి చేయాలని తెలిపింది. గతంలో సీసీఐవిధించిన అపరాధ రుసుములో 10శాతం చెల్లించేం దుకు గూగుల్‌కు వారం రోజులు గడువిచ్చింది. మరోవైపు కేసు విచారణ కోసం 3 రోజుల్లోగా ఎన్‌సీఎల్‌ఏటీని సంప్రదించాలని గూగుల్‌ను సుప్రీం కోర్టు ఆదేశించింది. సీసీఐ తరపున అదనపు సొలిసిటర్ జనరల్ ఎన్ వెంకట రమణన్ గతంలో వాదనలు వినిపించారు. గూగుల్ సంస్థ ఐరోపా దేశాల్లో ఒక విధంగా, భారత్‌లో మరోలా వ్యవహరిస్తోందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

# అఫ్గాన్ గజగజ..

ఇస్లామాబాద్: తాలిబన్ల పాలనలో అఫ్గానిస్థాన్ ఇప్పటికే ఆర్థిక సంక్షోభం తో ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ఇటువంటి సమయంలో అక్కడి ప్రతికూల వాతావరణం మరింత వారికి శాపంగా మారుతోంది. అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండడంతో అఫ్గాన్ గజగజ వణుకుతోంది. దీంతో గత వారంరోజుల్లోనే 78 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అఫ్గాన్ జాతీయ విపత్తు ప్రతిస్పందనశాఖ వెల్లడించింది. అఫ్గాన్‌లో ప్రస్తుతం-35డిగ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో చలి తీవ్రతను తట్టుకోలేక పౌరులు ప్రాణాలు కోల్పోతున్నారు.

# పన్ను ప్రయోజనాలు అందించే 5 పోస్టాఫీస్ పథకాలివే..




దీర్ఘకాలిక పొదుపును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం పోస్టాఫీసు పొదుపు పథకాలను అందిస్తోంది. ఈ పథకాల్లో పెట్టుబడులు పెట్టడం ద్వారా డబ్బు పొదుపు చేయడంతో పాటు ఆదాయపు పన్ను ప్రయోజనాలను పొందొచ్చు. దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలంగా ఉండడంతో పాటు..'ఈఈఈ' కేటగిరీలో పీపీఎఫ్ పన్ను ప్రయోజనాలను అందిస్తోంది. ఈ ఖాతాలో కనీసం రూ.500 నుంచి ఏడాదికి గరిష్ఠంగా రూ.1.50 లక్షల వరకు జమ చేయవచ్చు. మైనర్ల పేరుపైనా ఖాతా తెరవొచ్చు. ప్రస్తుత వార్షిక వడ్డీ రేటు 7.10%. ఈ పథకంలో 15 సంవత్సరాల మెచ్యూరిటీ పీరియడ్ ఉంటుంది. మెచ్యూరిటీ కంటే ముందే పెట్టుబడులను ఉపసంహరించుకోలేరు. అయితే, ఖాతా తెరిచిన మూడో సంవత్సరం నుంచి ఆరో సంవత్సరం వరకు రుణం తీసుకునేందుకు వీలుంటుంది. 7వ సంవత్సరం నుంచి పాక్షిక విత్‌డ్రాలను అనుమతిస్తారు. ఖాతాలో చేసిన డిపాజిట్లపై సెక్షన్ 80సి కింద పన్ను మినహాయింపు లభిస్తుంది. ఈ పథకం ప్రత్యేకించి ఆడపిల్లల భవిష్యత్ కోసం ఉద్దేశించింది. 10 ఏళ్ల లోపు ఆడపిల్లల పేరుపై ఈ ఖాతా తెరవొచ్చు. ప్రస్తుత వార్షిక వడ్డీ రేటు 7.60%. ఒక ఆర్థిక సంవత్సరంలో కనీసం రూ.250, గరిష్ఠంగా రూ.1.50 లక్షల వరకు డిపాజిట్ చేయవచ్చు. ఈ ఖాతాకు 21 సంవత్సరాల మెచ్యూరిటీ పీరియడ్ ఉంటుంది. ఖాతా తెరిచిన నాటి నుంచి 15 సంవత్సరాలు పెట్టుబడులు పెట్టాల్సి ఉంటుంది. ఆడపిల్లల ఉన్నత చదువుల కోసం, వివాహం కోసం నియమ నిబంధనలను అనుసరించి డబ్బు విత్‌డ్రా చేసుకోవచ్చు. ఈ పథకంలో చేసే పెట్టుబడులపై కూడా సెక్షన్ 80సి కింద పన్ను మినహాయింపు పొందొచ్చు. అలాగే వడ్డీ గానీ, మెచ్యూరిటీ మొత్తంపై గానీ పన్ను వర్తించదు. 5 సంవత్సరాల బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్ల మాదిరిగానే 5 ఏళ్ల పోస్టాఫీసు టైమ్ డిపాజిట్లపై కూడా ఒక ఆర్థిక సంవత్సరంలో గరిష్ఠంగా రూ.1.50 లక్షల వరకు పన్ను మినహాయింపు పొందొచ్చు. ఈ పథకంలో కనీసం రూ.100 నుంచి పెట్టుబడులు పెట్టొచ్చు. గరిష్ఠ పరిమితి లేదు. ప్రస్తుతం త్రైమాసికానికి 5-ఏళ్ల పోస్టాఫీసు టైమ్ డిపాజిట్ రేటు 7 శాతానికి పెంచారు. ఇంతకు ముందు త్రైమాసికంలో ఇది 6.70%గా ఉండేది. ప్రస్తుతం ఎన్ఎస్‌సీ పెట్టుబడులపై 7% వడ్డీ లభిస్తోంది. ఈ పథకంలో కనీసం రూ.100 నుంచి పెట్టుబడులు పెట్టొచ్చు. గరిష్ఠ పరిమితి లేదు. ఒక ఆర్థిక సంవత్సరంలో రూ.1.50 లక్షల వరకు సెక్షన్ 80సి కింద పన్ను మినహాయింపునకు అర్హత ఉంటుంది. 60 ఏళ్లు అంతకంటే ఎక్కువ వయసున్న పెద్దలు, స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన 55 నుంచి 60 ఏళ్ల లోపు వయసువారు ఇందులో చేరవచ్చు. ఈ పథకంలో రూ.1000 నుంచి రూ.15 లక్షల వరకు ఎంతైనా.. ఒకేసారి పెట్టుబడి పెట్టవచ్చు. పోస్టాఫీసు అందిస్తున్న పథకాల్లో అత్యధిక వడ్డీ రేటు ఇస్తున్న పథకం ఇది. ప్రస్తుతం వార్షికంగా 8% వడ్డీ రేటు అందిస్తోంది. ఈ పథకంలో వడ్డీని త్రైమాసికంగా చెల్లిస్తారు. ప్రతి అక్టోబరు, జనవరి నెలల్లో మొదటి తేదీన వడ్డీ ఖాతాల్లో జమవుతుంది.

## జిన్‌పింగ్ నోట యుద్ధం వేళ..

# చైనా సరిహద్దుల్లో భారత్ 'ప్రళయ్'



వాస్తవాధీన రేఖ వెంబడి భారత్, చైనా మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ.. సరిహద్దుల్లో భారీ విన్యాసాలకు భారత వాయుసేన సిద్ధమైంది. తూర్పు సెక్టర్‌లోని అరుణాచల్‌ప్రదేశ్, అస్సాం, ఈశాన్య రాష్ట్రాల్లో ఫైటర్‌జెట్లు, హెలికాప్టర్లు, డ్రోన్లతో భారీ స్థాయిలో విన్యాసాలు చేపట్టనుంది. లద్దాఖ్ సరిహద్దుల్లో యుద్ధ సన్నద్ధతను చైనాఅధ్యక్షుడు జిన్‌పింగ్ పరిశీలించిన వేళ.. ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. ఈస్ట్రన్ ఎయిర్ కమాండ్‌లో ఫిబ్రవరి 1 నుంచి 5 వరకు 'ప్రళయ్' పేరుతో 'కమాండ్ స్థాయి' విన్యాసాలు చేపట్టేందుకు భారత వాయుసేన (%ఞూఖీ%) సిద్ధమవుతుందని విశ్వసనీయ వర్గాలు పేర్కొన్నాయి. ఈ మేరకు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. హసిమారా, తేజ్‌పుర్, చబువా వంటి ఎయిర్‌బేస్‌ల నుంచి ఈ విన్యాసాలు జరగనున్నాయి. రఫేల్, సుఖోయ్-30ఎంకేఐ లాంటి ఫైటర్ జెట్లు, చినూక్, అపాచీ హెలికాప్టర్లు, సీ-130జే సూపర్ హెర్క్యూల్స్ ఎయిర్‌క్రాఫ్ట్, డ్రోన్లు వంటివి ఈ విన్యాసాల్లో పాల్గొననున్నట్లు తెలుస్తోంది. తూర్పు సెక్టార్‌లో ఇటీవల కాలంలో చేపడుతున్న రెండో భారీ విన్యాసాలు ఇవి. గతేడాది డిసెంబరు 15-16 తేదీల్లో తూర్పు సెక్టార్‌లోని వాస్తవాధీన రేఖ వెంట వాయుసేన పనితీరును పరిశీలించేందుకు ఈస్ట్రన్ కమాండ్ రెండు రోజుల పాటు యుద్ధ విన్యాసాలు చేపట్టింది. డిసెంబరు 9వ తేదీన అరుణాచల్‌ప్రదేశ్‌లోని తవాంగ్ సెక్టార్‌లో భారత్-చైనా దళాల మధ్య ఘర్షణ జరిగిన రోజుల వ్యవధిలోనే ఈ విన్యాసాలు జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే, ఈ ఘర్షణతో యుద్ధ విన్యాసాలకు ఎలాంటి సంబంధం లేదని అప్పుడు వాయుసేన ప్రకటించింది. ఇదిలా ఉండగా.. లద్దాఖ్ సరిహద్దు ప్రాంతంలో విధులు నిర్వర్తిస్తున్న పీపుల్ లిబరేషన్ ఆర్మీ (పీఎల్ఏ)తో అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అందులో ఆయన మాట్లాడుతూ.. 'యుద్ధానికి సిద్ధంగా ఉన్నారా?'అని ప్రశ్నించడం చర్చనీయాంశమైంది. పీఎల్ఏ ప్రధాన కార్యాలయం నుంచి ఆర్మీ జవాన్లతో మాట్లాడిన జిన్‌పింగ్.. యుద్ధ సన్నద్ధత, సరిహద్దుల్లో పరిస్థితుల గురించి ఆరా తీసినట్లు అక్కడి అధికారిక మీడియా వెల్లడించింది.

# జియో నుంచి రెండు కొత్త ప్రీపెయిడ్ ప్లాన్స్




ప్రముఖ టెలికాం సంస్థ రిలయన్స్ జియో మరో రెండు కొత్త ప్రీపెయిడ్ ప్లాన్లను తీసుకొచ్చింది. రోజుకు 2.5 జీబీ వ్యాలిడిటీతో నెల, మూడు నెలల వ్యాలిడిటీతో కొత్త ప్లాన్లను లాంచ్ చేసింది. వాటి ధరలను రూ.349, రూ.899గా నిర్ణయించింది. మొబైల్‌లో ఎక్కువ డేటా వినియోగించే వారికి ఈ ప్లాన్లు ప్రయోజనకరంగా ఉంయి. రిలయన్స్ జియో తీసుకొచ్చిన రూ.349 ప్లాన్ వ్యాలిడిటీ 30 రోజులు. రోజుకు 2.5 జీబీ డేటా, అపరిమిత వాయిస్ కాల్స్, రోజుకు 100 ఎస్సెమ్మెస్‌లు లభిస్తాయి. జియో సినిమా, జియో టీవీ, జియో క్లౌడ్, జియో సెక్యూరిటీ సేవలు అందనంగా లభిస్తాయి. 5జీ నెట్‌వర్క్ కవరేజీ అందుబాటులో ఉండీ 5జీకి సపోర్ట్ చేసే మొబైల్ ఉంటే వెల్‌కమ్ ఆఫర్ కింద అపరిమిత 5జీ డేటాను ఉచితంగా పొందొచ్చని జియో తెలిపింది. మూడు నెలల (90 రోజులు) వ్యాలిడిటీ కోరుకునే వారికోసం రూ.899 ప్లాన్‌ను జియో తీసుకొచ్చింది. దీంట్లోనూ రోజుకు 2.5 జీబీ డేటా, అపరిమిత కాల్స్, 100 ఎస్సెమ్మెస్‌లు లభిస్తాయి. జియో సినిమా, జియో టీవీ, జియో క్లౌడ్, జియో సెక్యూరిటీ సేవలు అదనంగా లభిస్తాయి. ఈ ప్లాన్‌లోనూ 5జీ వెల్‌కమ్ ఆఫర్ లభిస్తుంది. కొత్త ఏడాది పురస్కరించుకుని తీసుకొచ్చిన రూ.2023 ప్రీపెయిడ్ ప్లాన్‌లోనూ దాదాపూ ఇవే సదుపాయాలు లభిస్తున్నాయి. ఇది 252 రోజుల వ్యాలిడిటీతో వస్తోంది. 630జబీ డేటా లభిస్తుంది. ఇందులో రోజువారీ పరిమితి లేదు.

# అతివకు ఆర్థిక భరోసా



రాజోలి:రాజోలి మండలంలో గతేడాది ఏర్పాటు చేసిన కొత్త పొదుపు సంఘంలోని మహిళలు పద్దెనిమిది సంవత్సరాలు నిండిన మహిళలందరూ స్వయం సహాయక సంఘాల్లో ఉండాలనే లక్ష్యంతో 2022 జనవరి, ఫిబ్రవరి మాసంలో ఆయా జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు నూతన సంఘాలను ఏర్పాటు చేశారు. ఇందులోని మహిళలకు ఉత్సాహం నింపేందుకు, ఆర్థికంగా ప్రోత్సహించేలా చేయడ%ళి%ం కోసం జాతీయ గ్రామీణ జీవనోపాదుల సంస్థ(ఎన్ఆర్ఎల్ఎమ్) ప్రత్యేకంగా ఉచితంగా నిధులు రివాల్వింగ్ ఫండ్ అందిస్తోంది. డిసెంబర్ చివర్లో నిధులు మంజూరు కాగా, ప్రస్తుతం కొత్త పొదుపు సంఘాల్లో జమ చేస్తున్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా 48,087 వేలకు పైగా పొదుపు సంఘాలున్నాయి. వీవోఏ, సీసీ, ఏపీఎంలు గ్రామాల్లో పర్యటించి 18 ఏళ్లు నిండిన వారితో గతేడాది 7900 పైగా కొత్త సంఘాలను ఏర్పాటు చేశారు. వీటిలో ప్రతి మందికి ఒక సంఘం చొప్పున 79,000 మంది సభ్యులుగా ఉన్నారు. వీరు ప్రతి నెలా రూ.100 లేదా రూ.200 చొప్పున డబ్బు పొదుపు ఖాతాల్లో జమ చేస్తున్నారు. అయితే.. ఇప్పటికప్పుడు వారు ఆర్థిక అవసరాలు తీర్చుకునేందుకు, ఏదైనా వ్యాపార ప్రోత్సాహకానికి డబ్బు అందని పరిస్థితి ఉంటుంది. దీనిని గుర్తించి సెర్ప్, ప్రోత్సాహకంగా రివాల్వింగ్ నిధులు అందించనుంది. ఒక్కో సంఘానికి రూ.15 వేల చొప్పున ఉమ్మడి జిల్లాలో మొదటి విడతగా 3704 సంఘాలకు రూ.5,55,60,000 అందిస్తున్నారు. ఇందులో అత్యధికంగా నాగర్‌కర్నూలు జిల్లాలోని 1195 కొత్త సంఘాలకు రూ.1.79 కోట్లు, తక్కువగా వనపర్తి జిల్లాలోని 497 సంఘాలకు రూ.74.55 లక్షలు మంజూరయ్యాయి. మిగిలిన వాటికి కూడా త్వరలోనే నిధులు వస్తాయని సంబంధిత అధికారులు తెలిపారు. దీనిపై పొదుపు సంఘాల మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బ్యాంకు లింకేజీ రుణాలు సైతం : పొదుపు సంఘాలకు ఏటా బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలు అందజేస్తున్నారు. ఈ ఏడాది కూడా ఆయా జిల్లాలో రూ.150 నుంచి రూ.250 కోట్లకు పైగా రుణాలు ఇవ్వాలనే లక్ష్యంగా ఉంది. కొత్తగా ఏర్పాటైన సంఘాలు ఆరు నెలల పాటు పొదుపు చేస్తే.. బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలు ఇవ్వాల్సి ఉంటుంది. వీరందరికీ కూడా కొత్త లక్ష్యంతో రుణాలు అందించనున్నారు. ఈ రుణాలతో వారంతా వ్యాపారల అభివృద్ధి చేసుకొని, ఆర్థిక స్వావలంభన పొందేందుకు ఆస్కారం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. కొత్తగా ఏర్పాటైన సంఘాల మహిళలకు ప్రోత్సాహకంగా ఉండేందుకు, వారి ఆర్థిక పరిస్థితి కుదుటపడేలా చేయడం కోసం రివాల్వింగ్ ఫండ్ అందించడం జరుగుతోంది. ఇప్పటికే ఖాతాల్లో నేరుగా జమ అవుతున్నాయి. ఈ ఏడాది కూడా కొత్త సంఘాల ఏర్పాటు ప్రక్రియ జరుగుతోంది. అర్హత గల సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

# సైబర్ భూతం.. అవగాహనతోనే ఖతం





కరీంనగర్ :లాభాలు పొందండని వారు సూచించారు. అది నమ్మి కొంత డబ్బు పెట్టుబడిగా పెట్టింది. అందులోనూ లాభాలు వచ్చాయి. తర్వాత క్రమంగా విడతల వారీగా సు మారు రూ.8 లక్షల వరకు పెట్టుబడిగా పెట్టింది. తిరిగి ఎలాంటి లాభాలు రాలేదు. మోసపోయానని గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేసింది. జగిత్యాల జిల్లా ధర్మపురికి చెందిన ఓ విశ్రాంత ఉపాధ్యాయుడికి గుర్తు తెలియని వ్యక్తి నుంచి ఫోన్ వచ్చింది. బ్యాంకు అధికారులమంటూ.. ఏటీఎం కార్డు వాలిడిటీ ముగిసిందని, బ్యాంకు వివరాలు చెబితే దానికి బదులు నూతన కార్డు ఇస్తామని నమ్మించారు. దీన్ని నమ్మిన ఆయన బ్యాంకు వివరాలు, ఓటీపీ చెప్పారు. క్షణాల్లో తన బ్యాంకు ఖాతా నుంచి రూ.35 వేలు కొల్లగొట్టారు. ఈ విషయాన్ని రెండు రోజుల తర్వాత బాధితుడు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇటీవల ఓ కేటుగాడు ఎంఏయూడీ డిప్యూటీ డైరెక్టర్ పేరుతో కరీంనగర్ జడ్పీ సీఈవో ప్రియాంకకు ఫోన్ చేసి 'నిధులు మంజూరు చేస్తాం.. కొంత డబ్బులు ఇవ్వాలని' కోరాడు. ఆమె తెలివిగా అతను చెప్పేది విని.. ఫోన్ పెట్టేశారు. తర్వాత పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఇలా ఆమె చాకచక్యంగా తప్పించు కోగలిగారు. పోలీసులు విచారణ మొదలుపెట్టారు. గతంలో ఇంట్లో ఎవరూలేని సమయం చూసి తాళాలు పగులకొట్టి డబ్బు, బంగారం దోచుకెళ్లేవారు దొంగలు. కానీ వారు కదలకుండా కూర్చొని మరీ డబ్బులు కొల్లగొడుతున్నారు. ప్రస్తుతం సామాజిక మాధ్యమాలు, సాంకేతికత వినియోగం విపరీతంగా పెరిగింది. ఎవరి చేతుల్లో చూసినా చరవాణులు కనిపిస్తున్నాయి. వాటి ద్వారానే ఆర్థిక లావాదేవీలు చేస్తున్నారు. మనం ఎక్కడున్నా.. ఏం చేస్తున్నా సరే... తెలివిగా ఖాతాల పాస్‌వర్డులు, ఓటీపీలు తెలుసుకొని కళ్లు తెరిచీ మూసే లోగా ఉన్నదంతా దోచేసేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో క్రమంగా సైబర్ నేరాలు రెట్టింపయ్యాయి. నిరక్షరాస్యు లతోపాటు విద్యార్థులు, ఉద్యోగస్థులూ బాధితులుగా ఉన్నారు. 2021లతో పోలిస్తే 2022లో సైబర్ నేరాలు రెట్టింపు అయ్యాయి. నేరాల నివేదిక-2022 ప్రకారం ఉమ్మడి జిల్లాలో కేసుల సంఖ్య పెరుగుతోంది. బాధితులు ఫిర్యాదులతో సైబర్ విభాగం చర్యల ద్వారా రూ.98 లక్షల వరకు పోలీసులు రికవరీ చేశారు. సైబర్ ల్యాబ్ ద్వారా నేరస్థులను గుర్తిస్తున్నారు. దీని ద్వారా ఆన్‌లైన్ బ్యాంకు మోసాలు, ఓటీపీకి సంబంధించిన నేరాలు, సామాజిక మాధ్యమాల ద్వారా మహిళలు, విద్యార్థినులను వేధించడం, ఓఎల్ఎక్స్ పేరిట మోసాలు, మొదలైన నేరాలలో నిందితులను గుర్తించేందుకు ఉపయోగపడుతోంది. కానీ కొన్ని ఘటనల్లో దేశ, విదేశాల్లో నకిలీ ఐపీలతో మోసాలకు పాల్పడుతున్నారు. వీరిని గుర్తించడం పోలీసులకు తలకు మించిన భారంగా మారింది. ఈ మోసాలపై ప్రజలకు అర్థమయ్యేలా వివిధ కళారూపాల ద్వారా పోలీసులు అవగాహన కల్పిస్తున్నారు. అపరిచిత వ్యక్తుల నుంచి ఫోన్లు వస్తే.. వారికి ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన బ్యాంకు, ఆధార్, పాన్‌కార్డు, ఓటీపీ వివరాలను ఎట్టి పరిస్థితుల్లో చెప్పరాదు. వీలైనంత వరకు పబ్లిక్ వైఫై ఉపయోగించేటప్పుడు యూపీఐ, మెయిల్, ఇతర పేమెంట్స్ చేయరాదు. సులభమైన పాస్‌వర్డ్స్ పెట్టుకోరాదు. డేటింగ్, లోన్‌యాప్‌లపై అప్రమత్తంగా ఉండి జరిగే మోసాలపై జాగ్రతగా ఉండాలి. తరచూ బ్యాంక్ ఖాతాల స్టేట్మెంట్లను పరిశీలిస్తూ ఉండాలి. సైబర్ నేరాలకు గురయ్యామని గుర్తించిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసి, సంబంధిత బ్యాంకు ఖాతా, ఏటీఎం కార్డులను లాక్ చేయించాలి. బ్యాంకు ఖాతాకు ఆధార్, ఫోన్ నంబర్ లింక్ పేరుతో మెసేజ్ చేసినా, ఫోన్ చేస్తే స్పందించకూడదు. ఈ వివరాలకు బ్యాంకు సిబ్బంది ఎప్పుడు ఫోన్ చేయరు. పండగలకు ఆఫర్ల పేర్లతో మెసేజ్ ద్వారా లింక్ పంపిస్తారు. దీన్ని ఓపెన్ చేసి వ్యక్తిగత వివరాలు, బ్యాంకు, ఓటీపీ చెప్తే మనకు తెలియకుండానే డబ్బు మొత్తం మాయమవుతుంది. నిరుద్యోగులే లక్ష్యంగా ఇంటి దగ్గర ఉండి నెలకు వేల రూపాయలు ఆన్‌లైన్ ద్వారా సంపాదించవచ్చని కేటుగాళ్లు కొత్త యాప్ లింక్‌లను చరవాణులకు పంపిస్తుంటారు. వాటిని అమాయకులు పెట్టుబడిగా పెట్టి మోసపోతున్నారు. సైబర్ నేరాలకు గురి కాకుండా ఉండేందుకు అనేక సందర్భాల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాం. కొంతమంది సైబర్ నేరగాళ్లు ఇతర రాష్ట్రాల్లో ఉండి ఆన్‌లైన్ ఆపరేటింగ్ చేస్తుంటారు. వారిని పట్టుకోవడం కొంత ఇబ్బందిగా మారుతోంది. ప్రజలు వీటిపై అప్రమత్తంగా ఉండాలి.

# ఇరుకిరుకు భవనం.. ప్రమాదానికి ఆహ్వానం




ఎదులాపురం: ఆదిలాబాద్ పట్టణంలో ప్రధాన వ్యాపార, వాణిజ్య ప్రాంతాలైన దేవీచంద్, గాంధీ, అంబేద్కర్ కూడళ్లతోపాటు అశోక్‌రోడ్డు, స్టేషన్‌రోడ్డు తదితర ప్రాంతాల్లో బహుళ అంతస్తుల భవనాల్లో పలు రకాల వ్యాపారాలు కొనసాగుతుంటాయి. ఆయా ప్రాంతాల్లో భవనాలన్నీ ఒకదానికొకటి ఆనుకొని ఉండటంతోపాటు పలు భవనాల పైఅంతస్తుల్లో వస్త్ర, సరుకు నిల్వ గోదాములు నిర్వహిస్తున్నారు. ఏ ఒక్క దుకాణంలోనూ అగ్నిప్రమాద నివారణకు అవసరమైన పరికరాలు లేవు. పొరపాటున అగ్నిప్రమాదం చోటు చేసుకుంటే సికింద్రాబాద్ మినిస్టర్ రోడ్డులోని దక్కన్ స్పోర్ట్స్‌లో గురువారం సంభవించిన భారీ ప్రమాదం జరగక మానదు. జిల్లా కేంద్రంలో అత్యంత రద్దీగా ఉండే ప్రధాన రహదారుల పక్కన వందలాది భవనాల్లోని కింది, పైఅంతస్తుల్లో వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. గోదాములూ ఉన్నాయి. భవనంలో ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం చోటు చేసుకుంటే ఏ ఒక్క భవనంలోనూ అప్పటికప్పుడే ఆర్పటానికి ఎలాంటి అగ్నిమాపక సాధనాలు అందుబాటులో లేవు. ప్రమాద సంఘటన ప్రాంతానికి అగ్నిమాపక శకటం చేరుకునేలోపు సమీప భవనాలకు మంటలంటుకోవటం ఖాయం. సంబంధిత అధికారులు ఈ విషయమై ఎలాంటి చర్యలు తీసుకోవటం లేదు. ఇంలో రద్దీగా ఉండే స్టేషన్ రోడ్డు. ఈ రహదారికి ఇరువైపులా వాణిజ్య సముదాయాలతోపాటు పలు ప్రైవేటు ఆసుపత్రులు ఉన్నాయి. కింద వ్యాపార దుకాణాలు, వాటిపై మొదటి అంతస్తుల్లో ఆసుపత్రులను నిర్వహిస్తున్నారు. ఆసుపత్రుల్లోకి వెళ్లాలంటే ఇరుకైన మెట్ల దారి ఒక్కటే ఉంటుంది. ప్రమాదవశాత్తు కింద వ్యాపార సముదాయంలో మంటలు చెలరేగితే పైఅంతస్తుల్లోని ఆసుపత్రుల్లో పెద్దసంఖ్యలో చికిత్సలు పొందుతున్న రోగులు, వారి సహాయకులు కిందికి ఇరుకైన మెట్ల దారి ద్వారా ప్రాణాలతో బయటపడటం మాత్రం దాదాపు అసాధ్యమే. ఆదిలాబాద్ పట్టణంలోని దేవీచంద్‌చౌక్ నుంచి గాంధీ కూడలి మీదుగా అంబేద్కర్ కూడలి వరకు ఉన్న పట్టణంలో అత్యంత రద్దీగా ఉండే మార్కెట్. ఈ మార్కెట్లో వందలాది వస్త్ర, ఇతర దుకాణాలున్నాయి. మూడో అంతస్తు వరకు ఉన్న పలు భవనాల్లో ఇక్కడ అన్ని రకాల వ్యాపారాలు సాగుతుంటాయి. వేలాది మంది కొనుగోలుదారులు, వ్యాపారులు, సిబ్బంది పని చేస్తుంటారు. ఇక్కడ భవనాలన్నీ ఒకదానికి మరొకటి ఆనుకొని ఉంటాయి. కొన్ని భవనాల్లో పైఅంతస్తుల్లో నివాసాలు, గోదాములు సైతం ఉన్నాయి. విద్యుదాఘాతం లేదా ఇతర ఏ ఒక్క దుకాణంలో అగ్నిప్రమాదం చోటు చేసుకున్నా ఇతర భవనాలకు సునాయసంగా వ్యాపిస్తుంది. రద్దీగా ఉండే ఈ ప్రాంతానికి అగ్నిప్రమాద సమయంలో అగ్నిమాపక శకటం వెళ్లాలన్నా ఇబ్బందికరమే.

# ఆకట్టుకునేలా అంగన్‌వాడీలు



వీర్నపల్లి:చిన్నారులను ఆకట్టుకునేలా భవనాలను తీర్చిదిద్దుతున్నారు. మోడల్ అంగన్‌వాడీల పనులు చివరి దశకు చేరుకోగా మరో వారంలో ప్రారంభించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. జిల్లాలో వేములవాడ, సిరిసిల్ల ఐసీడీఎస్ పరిధిలో 537 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. వీటి పరిధిలో 31 వేలకుపైగా చిన్నారులు, 5 వేల మంది గర్భిణులకు సేవలందు తున్నాయి. చాలా కేంద్రాల్లో సమస్యలు అపరిష్కృతంగానే ఉన్నాయి. అద్దె గదులు, అరకొర వసతుల నడుమ కేంద్రాలకు పంపించాలంటే తల్లిదండ్రులు కొంత అనాసక్తి కనబర్చేవారు. విడతల వారీగా సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు చొరవ తీసుకుంటున్నారు. ప్రస్తుతం 13 మండలాల పరిధిలోని కేంద్రాలను మోడల్ అంగన్‌వాడీలుగా అభివృద్ధి చేశారు. పనులు పూర్తికాగా మౌలిక వసతుల కల్పన అనంతరం ప్రారంభించనున్నారు. రెండవ విడతలో 10 కేంద్రాలను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు తయారీ చేస్తున్నారు. జిల్లాలోని అడవిపదిర, ఎదురుగట్ల, తెట్టెకుంట, వట్టిమల్ల, ఎన్గల్, రుద్రంగి, నేరెళ్ల, గొల్లపల్లి, నారాయణపూర్, నామాపూర్, నర్మాల, రగుడులో కేంద్రాలను అభివృద్ధి చేసేందుకు ఎంపిక చేశారు. ఒక్కో కేంద్రానికి రూ. 2.27 లక్షలను సమకూర్చారు. వీటితో భవనానికి రంగులతోపాటు ఆకట్టుకునేలా చిత్రాలను వేశారు. మరుగుదొడ్లు, ప్రహరీ, నీటి వసతి, విద్యుత్తు సదుపాయం, టెలివిజన్, ఆట వస్తువులు, కుర్చీలు, బోధన సామగ్రిని సమకూర్చనున్నారు. మిగులు నిధులున్న చోట ఇతర కేంద్రాలకు సర్దుబాటు చేస్తారు. టెండర్ దక్కించుకున్న గుత్తేదారు జాప్యం చేయడంతో కేంద్రాల ప్రారంభం కొంత ఆలస్యమయింది. మొదటి గుత్తేదారుకు టెండర్‌ను రద్దు చేసి మరొకరికి పనులు అప్పగించారు. మరో వారంలో పనులు పూర్తి చేసి కేంద్రాలను ప్రారంభించనున్నట్లు అధికారులు చెబుతున్నారు. జిల్లాలోని 13 కేంద్రాలను మోడల్ అంగన్‌వాడీలుగా తీర్చిదిద్దుతున్నాం. గోడలకు ఆకర్షణీయంగా రంగులు వేయించాం. కళాకారులతో ఆకట్టుకునేలా చిత్రాలు గీయించాం. మొదటి గుత్తేదారు సామగ్రి పంపిణీ చేయడంలో జాప్యం చేయడంతో టెండర్ రద్దు చేసి మరొకరికి అప్పగించాం. పనులు తుది దశకు చేరుకున్నాయి. వారంలోపు అంగన్‌వాడీ కేంద్రాలను ప్రారంభిస్తాం.

# వితంతువులకు భరోసా!



ఆసిఫాబాద్,: వృద్ధాప్య పింఛను పొందుతున్న లబ్ధిదారు మరణిస్తే ఆయన జీవిత భాగస్వామికి పక్షం రోజుల్లోనే ఆసరా కల్పించేలా ప్రభుత్వం ఆదేశించింది. దీంతో జిల్లాలో అధికారులు ఆ దిశగా చర్యలకు ఉపక్రమించారు. ఇది వరకు భర్త చనిపోతే పింఛన్ కోసం ఆయన భార్య కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేది. ఎప్పుడో ప్రభుత్వం కనికరిస్తేనే ఆసరా అందేది. మూడేళ్లుగా కొత్త పింఛన్లపై స్పందించని ప్రభుత్వం ఎట్టకేలకు గత ఆగస్టులోనే అన్ని విభాగాలకు సంబంధించిన ఆసరా కొత్తకార్డులు మంజూరు చేసిన విషయం తెలిసిందే. కానీ వృద్ధాప్య పింఛను పొందుతున్న ఇంటి పెద్దదిక్కు మరణిస్తే.. ఆయన అర్ధాంగికి కొత్తగా మంజూరు చేయలేదు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో వితంతువులకు భరోసా కలగనుంది. జిల్లాలో వృద్ధాప్య పింఛనుపైనే ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలు అనేకం. పెద్దదిక్కు కోల్పోయి.. ఆసరా నిలిచి.. ఆ ఇల్లాలు మనోవేదనకు గురవుతారు. ఇలాంటి వారు వితంతు పింఛను కోసం దరఖాస్తు చేస్తున్నా.. అవి మంజూరు కాక.. మలి వయసులో ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నారు. అలాంటి వారి జీవితాలకు తక్షణమే భరోసా కల్పించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వృద్ధాప్య పింఛను పొందుతూ మృతిచెందిన భర్త స్థానంలో ఆయన సతీమణికి ఆసరా మంజూరు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. 57 ఏళ్లలోపు మహిళలకు వితంతు, ఆ వయసు దాటిన వారికి వృద్ధాప్య పింఛను మంజూరు చేయాలని ఆదేశించింది. దీంతో క్షేత్ర స్థాయిలో పంచాయతీ కార్యదర్శులు ఈ తరహా కేసులకు సంబంధించిన సర్వే ముమ్మరం చేశారు. ఇప్పటి వరకు జిల్లాలో 10 మండలాల్లో 98 మందిని గుర్తించి దరఖాస్తులు స్వీకరించారు. ఆసరా పింఛను కోసం వితంతువులు సంబంధిత పంచాయతీ కార్యదర్శుల వద్ద దరఖాస్తు చేసుకోవాలి. జీవిత భాగస్వామి తన ఆధార్, బ్యాంకు ఖాతా, చనిపోయిన వ్యక్తి మరణ ధ్రువీకరణ ప్రతితో కార్యదర్శికి, పట్టణాల్లో బిల్ కలెక్టర్‌లకు దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. వేరే ఇతర అదనపు పత్రాలు ఇవ్వాల్సిన అవసరం లేదు. పంచాయతీ కార్యదర్శులు వెంటనే ఈ దరఖాస్తులను ఎంపీడీవో/పురపాలక కమిషనర్‌కు పంపించాలి. వితంతు పింఛను మంజూరు కోసం ఆసరా పోర్టల్‌లో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. వీరు వెంటనే గ్రామీణాభివృద్ధిశాఖ, పాలనాధికారి ఆమోదం కోసం పంపించాలి. వారు పోర్టల్‌లో ఆమోదించిన 15 రోజుల్లోనే పింఛను మంజూరు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది.

# నిధులివ్వకుండా భూ సేకరణ!



గుంటూరు : గోదావరి-పెన్నా నదులు అనుసంధాన పనులు కాగితాలకే పరిమితమయ్యాయి. గోదావరి-పెన్నా అనుసంధానంలో భాగంగా మొదటి దశ పనులకు 2018 నవంబరు 26న నకరికల్లులో అప్పటి సిఎం చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారు. 2019లో వైసిపి అధికారం లోకి వచ్చిన తరువాత ప్రారంభం కాని ప్రాజెక్టులపై సమీక్ష చేసి ఈ పథకాన్ని తొలుత రద్దు చేశారు. ఆ తర్వాత వైఎస్సార్ పల్నాడు కరువు నివారణ పథకంగా పరిపాలన అనుమతిచ్చారు. వైకుంఠపురం గ్రామం నుంచి ఐదు ఎత్తిపోతలను ఏర్పాటు చేసి పల్నాడు జిల్లా నకరికల్లు వద్ద నాగార్జున సాగర్ కాల్వలోకి గోదావరి జలాలను మళ్లించాలని నిర్ణయించా రు.పట్టిసీమ ద్వారా ప్రకాశం బ్యారేజికి వచ్చే గోదావరి జలాలను సాగర్‌లోకి మళ్లించే ఈ పథకానికి 2018 సెప్టెంబరు 5న అప్పటి టిడిపి ప్రభుత్వం రూ. 6020.15 కోట్ల అంచనా వ్యయంతో పరిపాలన ఆమోదం ఇచ్చింది. ఈ మేరకు పథకం పేరు మార్చి వైసిపి ప్రభుత్వం కూడా భూసేకరణ ప్రక్రియను కొనసాగించింది. అమరావతి, పెదకూరపాడు, క్రోసూరు, సత్తెనపల్లి, రాజుపాలెం మండలాలలో ప్యాకేజి ఒకటి కింద 2128.32 ఎకరాలను సేకరించాలని నిర్ణయించారు. అయితే ఇప్పటి వరకు 1143.32 ఎకరాలకే డ్రాఫ్టు డిక్లరేషన్‌జారీ చేశారు. ప్యాకేజి రెండు కింద మరో 1309.44 ఎకరాలు సేకరించాలని నిర్ణయించగా ఇప్పటి వరకు 1143.32 ఎకరాలకు డ్రాఫ్టు డిక్లరేషన్ జారీ చేశారు. మొత్తం ఏడు మండలాల పరిధిలో 23 గ్రామాల్లో 3052.85 ఎకరాల భూ సేకరణకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. భూసేకరణకు రూ.955.61 కోట్లు అవసరం అవుతాయని అంచనా వేస్తూ 2020 అక్టోబరు 27న జీవో జారీ చేశారు. ఈ భూ సేకరణ ప్రక్రియ పూర్తికాకుండానే ఐదు చోట్ల పంపుహౌస్‌ల నిర్మాణానికి అవసరమైన రూ.312 కోట్ల విడుదల చేయాలని జలవనరుల శాఖ సీఈ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. భూ సేకరణను పలు గ్రామాల్లో రైతులు వ్యతిరేకించారు. భూ సేకరణను వ్యతిరేకిస్తున్న రైతులతో అధికారులు, ప్రజా ప్రతినిధులు, మంత్రులు చర్చించ లేదు. మొత్తం 66.60 కిలో మీటర్ల మేరకు కాల్వలు తవ్వాలని, ఐదు చోట్ల పంప్ హౌస్‌లు నిర్మించాలని, ఇందుకు 577 మెగావాట్ల విద్యుత్ అవసరం అవుతుందని డిపిఆర్‌లో పేర్కొన్నారు.

# దళిత బంధుతో సామాజిక మార్పు



హుజూరాబాద్, : దళితబంధు పథకం ద్వారా దళితులు ఆర్థిక అభ్యున్నతి సాధించడంతోపాటు సామాజిక మార్పులు చోటుచేసుకుంటున్నాయని తమిళనాడు ఎమ్మెల్యేల బృందం అభిప్రాయపడింది. దళితబంధు, ఇతర సంక్షేమ పథకాల అమలు తీరును అధ్యయనం చేసేందుకు తమిళనాడు ఎమ్మెల్యేలు సింతనై సెల్వన్, ఎస్.ఎస్.బాలాజీ, ఆ రాష్ట్ర అధికారుల బృందం హుజూరాబాద్, కనుకులగిద్ద, శాలపల్లి - ఇందిరానగర్, జమ్మికుంటలలో పర్యటించింది. దళితబంధు కింద నెలకొల్పిన జూట్ బ్యాగుల తయారీ, ఎరువుల దుకాణం, పేపర్ ప్లేట్ల తయారీ, డెయిరీ ఫాం, ఎయిర్ కండీషన్ షాపు, ఎలక్ట్రానిక్స్ తదితర యూనిట్లను పరిశీలించారు. లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఆర్థికంగా వెనుకబడిన తమకు ఒక్కపైసా తిరిగి చెల్లించనవసరం లేకుండా ప్రభుత్వం దళితబంధు ద్వారా ఇచ్చిన రూ.10 లక్షలతో యూనిట్లు నెలకొల్పి ఆర్థికంగా బలోపేతం కావడంతో పాటు సమాజంలో గౌరవంగా జీవిస్తున్నామని పలువురు లబ్ధిదారులు వారికి వివరించారు. ఈ సందర్భంగా బృంద నాయకులు సింతనై సెల్వన్ మాట్లాడుతూ దళితబంధు పథకం వినూత్నమైందని, దళిత సామాజికవర్గాన్ని ఆర్థికంగా బలోపేతం చేస్తూ వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేలా ఉందన్నారు.

# గణనీయంగా తగ్గిన కంది దిగుబడులు



నిర్మల్: నిర్మల్ జిల్లాలో ఈ సారి కంది పండించిన రైతుకు రంది పట్టుకున్నది. వాన కాలం సీజన్‌లో రైతులు అం తర పంటతో పాటు ప్రత్యే కంగా కంది సాగు చేసి నప్పటికీ అధిక వర్షాలు పంట పై తీవ్ర ప్రభావాన్ని చూపా యి. తెగుళ్లు సోకడంతో దిగు బడులపై ఆ ప్రభావం పడిం ది. జిల్లాలో ప్రధానంగా పత్తి పండించే మండలాలైన కుభీర్, కుంటాల, సారంగా పూర్, లోకేశ్వరం, తానూర్, ముథోల్, మామడ తదితర ప్రాంతాల్లో అంతర పంటగా, అదే విధంగా మక్క, సోయా పంటల్లో కందిని సాగు చేస్తారు. ఈ సారి అధికంగా వర్షాలు కురవడంతో కంది పంట ఎదుగుదల లేక పూత, కాత దశలోనే నష్టం వాటిల్లింది. ఎకరానికి ఆరు క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చే కంది.. ఇప్పుడు కనీసం నాలుగు క్విం టాళ్లకు మించి రావడం లేదని రైతులు వాపోతున్నారు. జిల్లాలో హైబ్రిడ్ కందిని సాగు చేస్తుండగా.. పండిన పంటను మా ర్కెట్‌కు తీసుకురావాలి. ప్రభుత్వం కందికి క్వింటాల్‌కు రూ.6,600 మద్దతు ధర ప్రకటించినప్పటికీ గతేడాది రూ.8 వేల వరకు పలికింది. దీంతో ఈసారి తమ కష్టాలు తీరుతాయని భావించి మరోసారి కందిని సాగు చేశారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**